




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 292 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 292 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 28 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur








# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 292 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 292 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 28 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

## ఏఐ హ్యాకథాన్ లో సీఎం చంద్రబాబు

- గుంటూరులో ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025
- హాజరైన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీ వినియోగంపై ఆసక్తికర ప్రసంగం



టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. గుంటూరు ఆర్వీఆర్ అండ్ జేసీ కాలేజీలో నిర్వహించిన ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి, వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై ఈ హ్యాకథాన్ ఏర్పాటు చేసింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథాన్ లో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు... పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

**వివేకా హత్య కేసు... గూగుల్ టేకవుట్**

హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్ధతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యిండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు.

**తాటతీస్తాం!**

ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాకథాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు... పాలనలో

వివరాలు 11లో..

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక



- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ
- సాక్షులను బెదిరిస్తున్నారని నివేదికలో పేర్కొన్న సిట్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత

వివరాలు 11లో..

## ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- ప్రవాసాంధ్రుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యమన్న రవికుమార్
- రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నారైలను భాగస్వాములను చేస్తామని వెల్లడి
- విదేశాల్లోని తెలుగు విద్యార్థులకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- అమరావతిలో ఎన్నారై ఐకానిక్ టవర్ రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల మార్గనిర్దేశంలో పనిచేస్తానని స్పష్టీకరణ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ఏపీ నాన్-రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్‌టీ) సొసైటీ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ వేమూరు రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో వేదమంత్రోచ్చారణల

వివరాలు 11లో..

## చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్
- దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య
- ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- హార్సిలీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి
- దిండిలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన బాబా రామ్‌దేవ్
- టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

వివరాలు 11లో..

## ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- ఎయిడెడ్ స్కూళ్లలో నియామకాలపై హైకోర్టులో విచారణ
- కోర్టు ఆదేశాలు పాటించలేదని విద్యాశాఖపై పిటిషన్ దాఖలు
- దీనిని కోర్టు ధిక్కరణగా పరిగణించిన న్యాయస్థానం




ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో నియామకాల జాప్యంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో విఫలమ య్యారంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.

వివరాలు 11లో..

## లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు
- హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా దాడి
- బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడ్డ సైన్యం
- భారీగా దెబ్బతిన్న భవనాలు, పలువురికి గాయాలు



ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయెల్ తన దృష్టిని లెబనాన్ వైపు సారించింది. శుక్రవారం లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థకు చెందిన భూగర్భ స్థావరాలపై అత్యంత శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులతో విరుచుకుపడినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ చర్యతో ప్రాంతీయంగా

వివరాలు 11లో..

## ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- ట్రంప్ వ్యాఖ్యలతో తీవ్ర దుమారం
- భగ్గుమన్న హిరోషిమా, నాగసాకి బాధితులు
- ఇది చాలా విచారకరం అన్న నాగసాకి మేయర్
- ట్రంప్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హిరోషిమాలో నిరసనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర వివాదాన్ని రేపాయి. ఇరాన్‌పై అమెరికా ఇటీవల జరిపిన సైనిక దాడులను, రెండో ప్రపంచ యుద్ధాన్ని ముగించిన హిరోషిమా, నాగసాకి అణుబాంబు దాడులతో పోల్చడంపై జపాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రంప్ వ్యాఖ్యలపై అణుబాంబు దాడి బాధితులు, అధికారులు, ప్రజల నుంచి

వివరాలు 11లో..

## ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని



వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని గత ఎన్నికల తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం తొలిసారిగా గుడివాడలో ప్రజల మధ్యకు వచ్చారు. ఓ దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన శుక్రవారం గుడివాడ కోర్టుకు హాజరయ్యారు. చాలా కాలంగా రాజకీయాలకు, బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నాని, ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై

వివరాలు 11లో..

- చాలా కాలం తర్వాత గుడివాడకు వచ్చిన కొడాలి నాని
- దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం గుడివాడ కోర్టుకు వచ్చిన కొడాలి
- నాని రాకతో కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ
- కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు

వివరాలు 11లో..



## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక



వివరాలు 11లో..

- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం
- అమిత్ షా పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు





# పెన్ పవర్ ప్రకాశం

## రైతుల కోసం బర్లీ కొనుగోలు కేంద్రాలు

- చీరాల పర్చూరు పొగాకు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యేలు ఏలూరి, కొండయ్య
- రాష్ట్ర చరిత్రలో మొదటిసారి మార్క్ఫెడ్ ద్వారా నల్లబర్లి పొగాకు కొనుగోలు
- చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది.
- ప్రతి రైతు సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- తేమ శాతం 19% కన్నా మించకుండా ఉండేలా చూసుకోవాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 27**

కంపెనీలు కొనుగోలు చేయక,సరైన ధర లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో దేశంలో ఎక్కడా లేని విధంగా చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించేలా ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేస్తుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. చీరాల పర్చూరు కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు మండెలను పరిశీలించారు. అలాగే పొగాకు గ్రేడింగ్ విధానాన్ని పరిశీలించారు. చీరాలలో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యతో కలసి ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. రైతులతో ముచ్చటించారు. ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న విధానాన్ని, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పొగాకు కొనుగోళ్లలో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. రైతన్న శ్రేయసుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని వెల్లడించారు. దేశ చరిత్రలో కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యత అభిమానానికి నిదర్శనం అన్నారు. రైతాంగానికి అండగా నిలిచేందుకు మార్క్ఫెడ్ ద్వారా నల్లబర్లి పొగాకు కొనుగోలు చేయడం గర్వకారణమన్నారు. రైతులకు న్యాయమైన ధర లభించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ప్రభుత్వ సూచనలను తప్పకుండా పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం, అని ఎమ్మెల్యేలు అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా సీఎం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందని, తేమ శాతం 19శాతం కన్నా మించకుండా ఉంచాలని సూచించారు. అలాగే, కొనుగోలులో ఎలాంటి సమస్యలు వచ్చినా రైతులు నేరుగా తమను కలిసి తెలియజేయవచ్చని చెప్పారు. కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు సమయమనం పాటించి పొగాకు కొనుగోలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞత,విచక్షణతో ఆలోచించాలని వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**పర్చూరు ఏఎంసీలో వినతుల స్వీకరణ ...:** పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ (ఏఎంసీ), స్వర్ణ లో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలు ఎమ్మెల్యే ఏలూరికి వివరించారు.

## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

### – మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

### – సింగరాయకొండలో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. కొండపి నియోజకవర్గం, సింగరాయకొండలో 61 లక్షల రూపాయలతో నిర్మించనున్న అన్నా క్యాంటిన్ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తో కలసి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శంఖుస్థాపన గావించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2014-19 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నా క్యాంటిన్ల ను ప్రారంభించగా, గత ప్రభుత్వం వాటిని మూసివేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్ల ను తిరిగి ప్రారంభించి రూ.5 కే పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. అలాగే దివ్యాంగులు, వృద్దుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంటి వద్దకే రేషన్ అందచేయడం జరుగుచున్నదన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు వున్నా తల్లికి వందనం ఇస్తున్నామని, దీపం పథకం 2 ను, పించన్ల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ పేదల సంక్షేమ ప్రభుత్వంగా పనిచేస్తున్నదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనిలో నాణ్యత, పారదర్శకతతో పనిచేస్తున్నదని, అలాగే సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును ప్రజల నుండి ప్రజాస్పందన తీసుకుని సంక్షేమం, అభివృద్దిని ముందుకు తీసుకెళ్లడం జరుగుచున్నదన్నారు. సింగరాయకొండలో శంఖుస్థాపన చేసుకున్న అన్నా క్యాంటిన్ ను అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి ప్రారంభించుకునేలా నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఒక్క మెసేజ్ తో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఇది మంచి ప్రభుత్వం, ప్రజల మన్నలు పొందుతున్న ప్రభుత్వం అని అన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, 61 లక్షలతో నిర్మించుకుంటున్న అన్నా క్యాంటిన్ నిర్మాణానికి కృషి చేసిన మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రానున్న మూడు నెలల్లో ఈ అన్నా క్యాంటిన్ నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అన్నా క్యాంటిన్ ఏర్పాటు వలన ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించి జరుగుచున్న ఆధునీకరణ పనులను మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కలసి పరిశీలించారు. ఆధునీకరణ పనులు త్వరితగతిన, నాణ్యతతో పనులను పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.









## విద్యుత్ సరఫరా నిలిపివేత

# వేళల్లో మార్పులు

**పెన్ పవర్ వార్త కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు.**

**జూలై 1వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి 11:30 గంటల వరకు సరఫరా నిలిపివేత.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 27**

కొమరోలు, చింతలపల్లి, సురవారిపల్లె గ్రామపంచాయతీలలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసే సమయాలను మార్పు చేసినట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. ఆర్డిఎస్ఎస్ పథకంలో భాగంగా గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు చురుకుగా సాగుతున్నది .ఆ సందర్భంగా విద్యుత్ సరఫరాను 4 గంటల పాటు నిలిపివేస్తున్నారు. కొమరోలు, చింతలపల్లి, సూరవారిపల్లె గ్రామ పంచాయతీల లోని గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటు చేస్తున్నందువల్ల ఈనెల 26వ తేదీ నుంచి ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా ఏ శ్రీనివాసులు బుధవారం ప్రకటించారు. అయితే ఉదయం 7 గంటల సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం వలన ఇళ్లలోని విద్యుత్ ఉపకరణాలు పనిచేయకపోవడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను, పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్లి ఉద్యోగస్తులను సిద్ధం చేసి పంపించేందుకు గృహిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లుగా, అలాగే నీటి సరఫరాకు కూడా ఇబ్బంది కలుగుతున్నట్లుగా వివరిస్తూ విద్యుత్ నిలుపుదల సమయాలను మార్పు చేయాలని వివరిస్తూ పెన్ పవర్ దినపత్రికలో శుక్రవారం వార్తా కథనం వెలువడింది. అందుకు స్పందించిన కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఏం శ్రీనివాసులు విద్యుత్ సరఫరా నిలిపివేత సమయాలను మార్పు చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఉదయం 7 గంటలకు బదులుగా 8 గంటల నుంచి 11:30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా ఆయన తెలిపారు..ఈ సమయాలు వచ్చే నెల ఒకటో తేదీ వరకు కొనసాగను న్నాయని ఏఈ శ్రీనివాసులు ప్రకటించారు. దీనితో కొమరోలు, సూరివారిపల్లి, చింతల పల్లె, పంచాయతీలోని గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దీపావళికి టిడ్కో గృహప్రవేశాలు

### రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

టిడ్కో ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు వాటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి సంబంధించిన కార్యకలాపాలపై సమీక్షించేందుకు శుక్రవారం ఆయన ఒంగోలు వచ్చారు. ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం శాసనసభ్యులు కె.నారాయణ రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణలతో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం సంబంధిత వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. టిడ్కో ఇళ్లను 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణమైనవిగా మూడు కేటగిరీలుగా చేపట్టినట్లు చెప్పారు. వీటిలో 365, 430 చదరపు అడుగుల ఇళ్లను ముందుగా పూర్తిచేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇల్లు ఇవ్వకపోగా లబ్ధిదారుల పేరుతో బ్యాంకు లోన్ రైజ్ చేసిందని, ఈ రుణం రీపేమెంట్ కాకపోవటం వలన బ్యాంకు ఖాతాలు ఎన్.పీ. అయ్యాయని, ఈ విషయాన్ని బ్యాంకర్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బ్యాంకర్లకు రూ.140 కోట్లను చెల్లించామన్నారు. తద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైందని, ప్రకాశం జిల్లాలో మరో 15 రోజుల్లో ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధులు నిర్మాణ పనులను చేపడతారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ రెండో తేదీ నాటికి ఫ్రీజ్ చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే 40 లక్షల టన్నుల చెత్తను ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. నాలుగేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. బోర్లు నుండి కాకుండా నదుల వంటి ఉపరితల నీటి వనరుల నుంచి సరఫరా చేస్తామన్నారు. ఈ దిశగా టెండర్లు పిలిచినట్లు మంత్రి తెలిపారు. మున్సిపాలిటీలలో తాగునీటితోపాటు పారిశుద్ధ్యము, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలులో రోడ్ విస్తరణ వలన నష్టపోయే వారికి టిడిఆర్ బాండ్స్ ఇస్తామని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అపార అనుభవంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమానికీ, అభివృద్ధికీ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అధికారం చేపట్టిన వెంటనే హామీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. సంక్షేమ పెన్షన్లు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం వంటి పథకాలను ఇప్పటికే అమలు చేశామని మంత్రి చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినట్లు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఆర్థిక సహాయం చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించామని, వీటిలో రెండు లక్షల 25 వేల మంది భోజనం తింటున్నట్లు మంత్రి చెప్పారు. ఈ దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఒంగోలు మునిసిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు.



# చారిత్రాత్మక సంపదను కాపాడుకోవాలి

**టీడీపీ నియోజకవర్గఇంచార్జి గుడూరి ఏరిక్షన్ బాబు**





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 27**

గత రాజుల పాలనకు సాక్ష్యులు గా నిలిచిన చారిత్రాత్మక సంపదను మనం కాపాడుకోవాలని, పురాతన కోనేరులు నాటి కళ నైపుణ్యానికి, సాంప్రదాయానికి నిదర్శనమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గుడూరి ఏరిక్షన్ బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అతిపురాతన కునేరును ఆధునికరణ చేసేందుకు పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత రాజుల కాలంలో సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూనే, దూరదృష్టితో నీటి సమస్యను అదిగమించేందుకు కోనేరులను నిర్మించారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలనుండి నిరూపయోగంగా ఉన్న కోనేరును, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందు బాటులోకి తెస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమమ, అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని, ఏడాదిలోనే అనేక పథకాలు ఆ. అమలుచేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పలపాడులో గొర్రెలు మేకలకు నట్ట నివారణ మందులు పంపిణీ

**ప్రభుత్వం పూర్తి సహకారంతో ముందస్తు**

**చర్యలు చెరుకుపల్లి వెంకటరెడ్డి**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 27**

చంద్రశేఖరపురం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పశు సంవర్ధక సహాయకురాలు గౌసియా మజహర్ ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు నట్ట నివారణ మందులను పశు పోషకులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల తెలుగు యువత నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పశువుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు పశువుల ఆరోగ్యం కోసం ఖర్చులు భరించలేక, పశుపోషకులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండుటకు నట్టల సమస్యకు ముందే మందులు వేసి నివారణ చేయడమే ఉత్తమమార్గమని, పశువులకు అవసరమైన మందులు పంపిణీ చేయుటకు పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని, పశువైద్య సిబ్బంది జులై 10వ తేదీ వరకు పంపిణీ చేస్తారని , గొర్రెల మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అనంతరం గ్రామంలోని గొర్రెలు మేకలకు నట్ట నివారణ మందులను పంపిణీ చేశారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి – సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రబాబు

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 27**

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను విజవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెనుబరి రవీంద్రబాబు అన్నారు. గురువారం పట్టణంలోని దర్శి చెంచయ్య భవన్ లో రాష్ట్ర మహాసభల కరపత్రికలను సిపిఐ కనిగిరి నియోజకవర్గ నాయకుల చేతులమీదుగా రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లాలో మొట్ట మొదటి సారిగా జరుగుతున్నాయి అన్నారు. ప్రజలకు ఇది పండగ వాతావరణంలో జరుపుకోవాలని అందుకు ప్రజలు సమాయత్తం కావాలని అన్నారు, రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20, నుండి 25 వ తేదీ వరకు ఒంగోలులో జరుగుతున్నాయి అన్నారు. కార్మికులు కష్టజీవులు అండగా ఉండేందుకు కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు, కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్, ఏఐటీయూసీ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, ఏఐటియుసి నాయకులు కాసిం పిరా తదితరుల పాల్గొన్నారు.



# పాఠశాలకు దాత నారపురెడ్డి సహకారం అభినందనీయం

## మెగా పిటీయంకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## విద్యాశాఖ అధికారులు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 27**

చంద్రశేఖరపురం మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ముండ్లపాడు గ్రామమునకు చెందిన దాత నారపురెడ్డి మాలకొండారెడ్డి వారి మనమరాలు సహస్రారెడ్డి పేరు మీద నోట్ బుక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారులు జె. ప్రసాదరావు మరియు రాజాల కొండారెడ్డి హాజరై విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో వారు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చదువుకు అవసరమైన విద్యా సామగ్రి అందించడంలో దాత నారపురెడ్డి మాలకొండారెడ్డి ముందుకు వచ్చి నోట్ బుక్స్, విజ్ఞాన పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి సాధ్యమన్నారు పాఠశాల తమదిగా గ్రామస్తులంతా భావించి పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని అన్నారు దాతల సహకారం స్పూర్తిదాయకం గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మంచి విద్యను అందుకోవడంలో విద్యారంగ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతగానో అవసరమని పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే నెల ఐదవ తేదీన మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదుసంఖ్యను పెంచాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాత నారపు రెడ్డి మాలకొండారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాత నారపురెడ్డి మాలకొండారెడ్డి, గ్రామపెద్దలు పులి రామిరెడ్డి,రామచంద్రారెడ్డి,తోట లక్ష్మీనారాయణ,చింతం మాలకొండయ్య, యద్ల మోషే, ప్రసంగి, కేతి మాల్యాద్రి ఉపాధ్యాయులు కె. చెన్నయ్య, నన్నసాని గాంధీ, జి.రామకృష్ణ మరియు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కలకలం రేపుతున్న క్షుద్ర పూజ ఆనవాళ్లు

**మొన్న పోసిపల్లి గ్రామానికి వెళ్లే దారిలో కనిపించిన క్షుద్ర పూజలు ఆనవాళ్లు**

**నేడు తాతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలను భయాందోళనకు గురిచేసిన ఎర్రని రంగులో నిమ్మకాయ**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 27**

కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కాలంలో క్షుద్ర పూజల అనవాళ్లు దర్శనమిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఒకవైపు క్షుద్ర పూజలు ఒక బూటకం అని, కేవలం ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు కొందరు పనిగట్టుకొని ఆడుతున్న నాటకం అని విద్యావేత్తలు, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామాలలో దర్శనమిస్తున్న వరుస క్షుద్ర పూజలు ఆనవాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇటీవల రెడ్డిచెర్ల పంచాయతీలోని పోసుపల్లి కి వెళ్లే దారిలో పసిపాపను పోలిన బొమ్మకు కుంకుమ ,పసుపు పూసి రోడ్డుపై వేయటం ,దానిని చూసిన ప్రజలు తీవ్రభయాందోళన గురికావడం జరిగింది. ఆ మేరకు పెన్ పవర్ దినపత్రికలో వార్త కథనం కూడా వెలువడింది. అయితే శుక్రవారం అర్ధరాత్రి తరువాత కొమరోలు పంచాయతీలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలోని ఒక ఇంటి ముందు పసుపు కుంకుమ పూసిన ఎర్రని రంగులో నిమ్మకాయను గుర్తు తెలియని వ్యక్తులు వేసి వెళ్లారు. ఆ ఇంటి కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం నిద్ర లేచి బయటకు రాగానే వారికి మంత్రించిన ఎర్రని రంగు తో ఉన్న నిమ్మకాయ కనిపించింది. నిమ్మకాయపై క్షుద్ర పూజలకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించాయని ఆ ఇంటి సభ్యులు తెలిపారు. దీనితో ఆ ఇంటి కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళన గురి అయ్యారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనే తాము ఎదుర్కొని ఆందోళన చెందామని ఆ కుటుంబ సభ్యులు తెలిపారు. క్షుద్ర పూజల ఆనవాళ్లు కనిపించడంతో తాటిరెడ్డిపల్లె, పోసుపల్లి గ్రామాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా తీవ్రభయాందోళనకు గురవుతున్నారు.

# ఆనారోగ్యంతో బాధపడే వారికీ, ఆపన్న హస్తం.. ముఖ్యమంత్రి సహాయనిధి

**ఆరోగ్య ఆంద్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**గిద్దలూరు నియోజకవర్గంలోని 34 మందికి రూ,34,88,968-00 లు**

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల...**

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 27**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం నాడు నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 34 మందికీ 6వ విడతగా మంజూరు అయిన, రూ,34,88,968-00 లు ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 276 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,86,93,616 -00 లు రెండు కోట్ల ఎనభై ఆరు లక్షల



తొంభై మూడు వేల ఆరువందల పహారు రూపాయలు అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్టంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్తీ ఆప జన్ భగీరథి అభియాన్ పై అవగాహన

# గారపెంట చెంచుగూడెంలో గిరిజన సంక్షేమంపై విస్తృత ప్రచారం



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 27**

గారపెంట చెంచుగూడెంలోని చెంచు కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ధర్తీ ఆప జన్ భగీరథి అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. గిరిజన సంక్షేమం విజన్ నుండి మిషన్ కి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ కె. వెంకటేశ్వర్లు,వివోపీఆర్డీ వై. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గిరిజన కుటుంబం ప్రభుత్వ పథకాలన్నీ వినియోగించుకోవాలని, అందుబాటులో ఉన్న సేవలను పూర్తిగా పొందాలని సూచించారు. ఆధార్ కార్డ్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన, పీఎం ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం జనధన్ యోజన, జ్యోతిభీమా యోజన, పీఎం విశ్వకర్మ, మాతృ వందన యోజన, క్యాస్ట్ సర్టిఫికెట్, మిషన్ ఇంద్రధనుష్, ఎంజీ ఎన్ఆర్ఇజీఎస్, ముద్ర యోజన, పోషణ అభియాన్, స్టాండ్ అప్ ఇండియా, బెల్ పెయింటింగ్స్, హ్యాపీ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ కార్డ్స్, పివిటిసి హౌస్‌హోల్డ్ వంటి పథకాల వివరాలు అందించారు. వివోపీఆర్డీ వై. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధార్ లేని వారికి సెంటర్లు ఏర్పాటు చేసి బయోమెట్రిక్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాల లబ్ధిని వినియోగించుకొని గ్రామ అభివృద్ధికి భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె శామ్యూలు,మండల అసిస్టెంట్ ఎస్జీవో కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, చెంచు గూడెం ప్రజలు పాల్గొన్నారు.

# కొమరోలు స్టేట్ బ్యాంకు మేనేజర్‌గా కే శ్రీనివాసరావు

**కొమరోలు ఎస్బిఐ మేనేజర్ గా పనిచేస్తున్న నాగాంజనేయులు ఓలేటివారి పాలెం బ్రాంచ్ కు బదిలీ.**

**గుంటూరు జిల్లా ముప్పాళ్ళ లోని ఎస్బిఐలో మేనేజర్ గా పని చేస్తున్న శ్రీనివాసరావును కొమరోలు బ్రాంచ్ కి బదిలీ.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 27**

కొమరోలు లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ గా కొప్పురావూరి శ్రీనివాసరావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కొమరోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ గా గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న నాగాంజనేయులు బదిలీలలో భాగంగా ఓలేటి వారి పాలెం బ్రాంచ్ కు మేనేజర్ గా బదిలీ చేశారు. ఆ మేరకు కొమరోలు స్టేట్ బ్యాంకు లో ఏర్పడిన మేనేజర్ పోస్ట్ ఖాళీ లో గుంటూరు జిల్లా ఆరేపల్లి ముప్పాళ్ళ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో మేనేజర్ గా పనిచేస్తున్న కే శ్రీనివాసరావును నియమిస్తూ ఎస్బిఐ ఉన్నతాధికారులు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు శ్రీనివాసరావు కొమరోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భంగా శ్రీనివాసరావును కలిసిన పెన్ పవర్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ, తమ బ్యాంకు సిబ్బంది సహకారంతో కొమరోలు బ్రాంచ్ అభివృద్ధికి, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఖాతాదారులు, డిపాజిట్ దారులు బ్యాంకు శ్రేయోభిలాషులు, బ్యాంకు అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తూ తమ వంతుగా తమకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శిగా ముత్తలూరి శివశంకరాచారి



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 27**

పెద్దదోనాల మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శిగా ముత్తలూరి శివశంకరాచారిని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఒంగోలు నందు జరిగిన సమావేశంలో అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు జిల్లా కమిటీ కార్యవర్గం నియామకం చేసింది. ఈ సందర్భంగా కార్యదర్శిగా ఎన్నికైన ముత్తలూరి శివశంకరాచారి మాట్లాడుతూ నన్ను కార్యదర్శిగా నియామకం చేసిన ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లాఅధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదుమూడి రవి ప్రసాద్ డి.విశ్వనాథ చారి కోశాధికారి రాచర్ల శేఖర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రుణాల మంజూరులో బ్యాంకర్లు ఉదారత చూపాలి

## జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

కౌలు రైతులకు, అల్పాదాయ వర్గాలకు, స్వయం సహాయక సంఘాలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, పిఎం సూర్యఘర్ యోజన పథకం లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారత తో వ్యహారించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (డిసిసి), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్ఆర్సీ) బ్యాంకర్స్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలు రకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు రుణాల మంజూరు, పిఎం సూర్య ఘర్ పథకం క్రింద లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.25,045.91 కోట్ల గా నిర్ణయించడం జరిగిందని ఈ లక్ష్య సాధనకు బ్యాంకర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.20,591.18 కోట్ల గా నిర్ణయించగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 25,444.91 కోట్ల రుణాలు అందచేసి 123.57 ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలకు సంబంధించి ఖరీఫ్ లో రూ.4197.42 కోట్లు, రబీ లో రూ. 6040.00 లక్ష్యం గా నిర్దేశించడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు సీసీఆర్సి కార్డ్ ఉన్న ప్రతి కౌలు రైతుకు వారి అర్హత మేరకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో పశు, మత్స్య సంపదను వృద్ధి చేసేలా రుణాలను అందజేసి, పాడి రైతులను, మత్స్యకారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ , బ్యాంకర్లను కోరారు. అలాగే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో 32,657 స్వయం సహాయక సంఘాలకు 1671.03 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 17,584 స్వయం సహాయక సంఘాలకు 1421.28 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు చేసి 85.05 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. అలాగే మెప్మా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 2620 స్వయం సహాయక సంఘాలకు 104.80 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2025 మార్చి 31వ తేదీ నాటికి 4255 స్వయం సహాయక సంఘాలకు 681.85 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్దిదారులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ ద్వారా జరుగుచున్న పొలంబడి కార్యక్రమంలో బ్యాంకర్లు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లను ఆదేశించారు. ప్రధాన మంత్రి జనధన్ యోజన (పియంజేడివై), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్ బివై), ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజేజేబీవై), అటల్ పెన్షన్ యోజన (ఏపివై) వంటి ఆర్థిక స్వావలంబన పథకాలపై ప్రజలకు వచ్చే జులై 1 వ తేది నుండి సెప్టెంబర్ 30 వరకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బ్యాంకర్లు విధిగా ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, నగదు రహిత లావాదేవీలు పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, గృహ ఆధారిత రంగాల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వారికి రుణ సౌకర్యం బ్యాంకర్లు సహకరించాలన్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు ప్రకారం 5,000 మందికి పైగా జనాభా కలిగి, బ్యాంకింగ్ సౌకర్యం లేని దర్శి మండలంలోని పాతకామూరు, పుల్లలచెరువు మండలంలోని ముటుకుల, యర్రగొండపాలెం మండలం లోని వెంకటాద్రిపాలెం గ్రామాలను గుర్తించిందని, ఈ గ్రామాల్లో వీలైనంత త్వరగా బ్యాంకు శాఖలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎల్డిఎం ను ఆదేశించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్డిఎ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు నారాయణ, శ్రీహరి , వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రవి కుమార్, శ్రీనివాస రావు, పరిశ్రమల శాఖ జి ఎం శ్రీనివాస రావు, ఎస్.సి కార్పొరేషన్ ఈడి అర్జున నాయక్, సిపిడిసిఎల్ ఎస్.ఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఒంగోలు నగర మైనారిటీ సెల్ అధ్యక్షునిగా సిలార్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 27**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గుంటూరు రోడ్ లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన సంస్థాగత ఎన్నికలలో టిడిపి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు షేక్ సిలార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శిలార్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దామచర్ల జనార్ధన్ తనపై పెట్టిన బాధ్యతలను నిజాయితీగా నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ట్రాక్టర్‌లో పాము కలకలం

**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 27**

సర్పాలు జనావాసాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట జనావాసాల్లోకి వస్తుంటాయి. కానీ మార్కాపురంలో శివారులో ఆగి ఉన్న ఓ ట్రాక్టర్ లో పాము కలకలం రేపింది. వాహనం లోంచి ఒక్కసారిగా పాము దర్శనం ఇవ్వడంతో ట్రాక్టర్ డ్రైవర్ భయభ్రాంతులకు గురయ్యాడు. ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉండగా స్థానికులు పామును బయటకు తీసే ప్రయత్నం చేశారు. అయితే పాము బయటకు రాకపోవడంతో అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. స్నేక్ క్యాచర్ నిరంజన్ సహాయంతో ట్రాక్టర్ బ్యానెట్ విప్పడంతో పాము బయటపడింది.దాన్ని చాకచక్యంగా బయటకు తీసి సురక్షిత ప్రాంతంలో వదిలేశారు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ ఊపిరి పీల్చుకున్నాడు. అనంతరం ఆయన ట్రాక్టర్ ను నడుపుకుంటూ వెళ్లిపోయాడు.



# మలేరియా రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలి

## - డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సృజన
## - మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 27**

మలేరియా రహిత సమాజముగా తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించాలని కనిగిరి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సృజనా తెలిపారు. మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం కనిగిరి ప్రభుత్వ బాలుర పాఠశాల నుండి కనిగిరి పామూరు బస్టాండ్ వరకు ప్లక్కార్డులతో కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా విద్యార్థులతో వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పామూరు బస్టాండ్ లో మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమం కనిగిరి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సృజన ఆధ్వర్యంలో జిల్లా మలేరియా నివారణ అధికారి ఎన్ మధుసూదన్ రావు సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఎన్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రజలకు అంటువ్యాధులు, జ్వరాలుపట్ల అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా, దోమకాటుకు గురైన వెంటనే రక్తపరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవలసిందిగా సూచించారు. ఇంటి లోపల బయట పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వ లేకుండా పరిశుభ్రత పాటించాలని, మంచినీటి నిల్వలు ఉన్న పాత్రలపైన మూతలు ఉంచాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ఇంటి ఆవరణలో బంతి, తులసి, లావెండర్, పుదీనా మొక్కలను పెంచితే వాటి నుండి వచ్చే ఘాటైన వాసనకు దోమలు ఇంటిలోనికి రావని వివరించారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడి మలేరియాకు ముగింపు పలకటం మన చేతుల్లోనే ఉందని, మలేరియా రహిత సమాజం మన అందరి బాధ్యత అని త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేయించారు. 2030 నాటికి మలేరియాను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ వెంకట ఫణి, మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు, గుడ్ హెల్ప్ ఫౌండర్ రమేష్, కనిగిరి మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సానిటరీ సెక్రటరీలు, హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బర్లీ రైతుల పాలిట దేవుడు ఎమ్మెల్యే ఏలూరి

## - వైఎస్ఆర్సిపి వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు - చీరాల బర్లీ కొనుగోలు కేంద్రంలో ఆసక్తికర పరిణామం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 27**

చీరాల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంది. కారంచేడు వైఎస్ఆర్సిపి నేత మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యార్లగడ్డ సుబ్బారావు బర్లీ కొనుగోలు కేంద్రంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రైతుల పాలిటి దేవుడంటూ కొనియాడారు. ప్రభుత్వం బర్లీ పొగాకు కొనుగోలు చేయడం కష్టతర కార్యక్రమం అని,చరిత్రలో ఎప్పుడు లేని విధంగా నల్లబర్లీ పొగాకు ప్రభుత్వం కొనుగోలు చేసేలా అనుమతులు తీసుకురావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ప్రభుత్వం మార్ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుంది అని నేను అనుకోలేదన్నారు. కొనుగోలు కేంద్రాలు చిరాకు ఆకు వరకు కొంటాము, తొందరపడవద్దని, వ్యాపారులకు బలైపోవద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పాడు, ఆయన చెబితే నాకు కొంత అనుమానం ఉంది నేను నమ్మలేకపోయాను అని వ్యాఖ్యానించారు. రైతుల పాలిట దేవుడు లాగా బృహత్తర కార్యక్రమాన్ని భుజాన వేసుకొని, చాలా కష్టపడి రైతులకు అండగా నిలిచాడని కొనియాడారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రభుత్వానికి పొగాకు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని ఎందుకంటే గత ప్రభుత్వంలో కూడా నల్లబర్లీ పొగాకు బోర్డు లేదన్నారు. ఆయనకు అవసరం లేకపోయినా రిస్క్ తీసుకొని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో.. పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టారన్నారు. ప్రజలకు సేవ చేయాలని ఆలోచన సహజంగా ఏ వందమందిలో ఒకరికే కలుగుతుందన్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు తీసుకొచ్చి .. పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టారని వెల్లడించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి పెద్ద మనసుతో మార్క్ ఫైడ్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలలో రాజకీయాలకతీతంగా 99 శాతం రైతులందరికీ న్యాయం జరుగుతుందని నేను స్వయంగా పరిశీలించానని పేర్కొన్నారు.పొగాకు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చర్యలు తీసుకుంటున్నారు. రైతాంగం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీఓ రంగనాయకులు





**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 27**

బేస్తవారిపేట ఎంపీడీవో రంగనాయకులు బేస్తవారిపేట మండలంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శుక్రవారం పరిశీలించారు. బేస్తవారిపేట గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి తడి,పొడి చెత్త వేరుగా సేకరించాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. అలా సేకరించిన చెత్తను వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాలకు చేరవేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే మండలంలోని చేట్టిచెర్ల గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. ప్రజలు చెత్తను వేరుచేసి పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణకు వచ్చినప్పుడు అందజేయడం వల్ల ఆ చెత్త తో వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎంపీడీవో రంగనాయకుల వెంట పంచాయతీ సెక్రెటరీ, చేట్టిచెర్ల గ్రామపంచాయతీ సెక్రటరీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్క పల్లెలో 25 గ్రాముల గంజాయి స్వాధీనం



**బెస్తవారిపేట,పెన్ పవర్ జూన్ 27:**

బెస్తవారిపేట మండలం అక్కపల్లి గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని శుక్రవారం అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేశారు.కంభం ఎక్సైజ్ సిబ్బంది మరియు ఒంగోలు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సంయుక్తంగా బెస్తవారిపేట మండలం అక్కపల్లి గ్రామంలో అక్రమంగా కలిగి ఉన్న 25 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని చిన్నపురెడ్డి గోవిందా రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అతనికి గంజాయి అమ్మిన మామిళ్ల శ్రీనివాసులు అనే వ్యక్తి పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన ,అక్రమంగా కలిగి ఉన్న, రవాణా చేసిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి కొండారెడ్డి తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి మీ సేవలు అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు పలు సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

ప్రకాశం జిల్లా కలెక్టర్ గా ఏడాది కాలం పూర్తి చేసుకున్న తమీమ్ అన్సారియాను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ, ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన రావు మాట్లాడుతూ ఏడాది కాలంలోనే జిల్లా అభివృద్ధికి కలెక్టర్ చేసిన కృషి అభినందనీయం అని అన్నారు. కలెక్టర్ కు అభినందనలు తెలిపిన వారిలో రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ప్రశాంత్, ఏపీ జెఎసి ఉమెన్ వింగ్ చైర్మన్ జయలక్ష్మి కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్





**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 27**

పుల్లల చెరువు మండలం గారపెంట ఆశ్రమ పాఠశాలను పుల్లల చెరువు తహశీల్దార్ శుక్రవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు.గారపెంట ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల విధులు సక్రమంగా నిర్వహిస్తున్నార లేదని రికార్డ్ పరిశీలించారు.అనంతరం విద్యార్థులను ఆహారం వండే విధానం, మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా తెలియజేయాలని, భోజనానికి ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని తెలియజేస్తూ పరిశీలించాలన్నారు.అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యా కానుక కింద అందించిన బ్యాగ్ లు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందరికీ అందాయా అని విద్యార్థినులను తహశీల్దార్ వెంకటేశ్వరావు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను గురించి కూడా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.విద్యా శాఖాధికారులు కూడా తరచూ తమ పరిధిలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలనీ తహశీల్దార్ ఆదేశించారు. విద్యార్థులను పాఠ్యపుస్తకాలను నుండీ కొన్ని ప్రశ్నలు అడి వారి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు చదువుచెప్పడంలో, భోజన మెనూలో కానీ పొరపాట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన తోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ప్రధాన ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లోవి వోపీఆర్ డీ శ్రీనివాసరావు,కె శామ్యూలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీకి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి రాజీనామా



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 27**

వైసీపీకి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, ఆర్యవైశ్య ప్రముఖులు దేవకి వెంకటేశ్వర్లు రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈమేరకు కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు తన రాజీనామా పత్రాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఉన్న వాసవి సత్ర నిర్వహణ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వహించే క్రమంలో వైసీపీకి సంబంధించిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనలేక పోవటంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా ఆయన కోరారు. భవిష్యత్తులో మరే ఏదైనా పార్టీలో చేరబోతున్నారా? అని పెన్ పవర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రశ్నించగా ప్రస్తుతానికి అటువంటి ఉద్దేశం ఏమీ లేదని వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు తెలిపారు.

## బొగ్గు శేఖర్ రెడ్డి సొంత నిధులతో పారిశుధ్య పనులు



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 27**

మండలంలోని బోడపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో గ్రామ టిడిపి నాయకులు బొగ్గు శేఖర్ రెడ్డి సొంత నిధులతో జెసిబి ని ఏర్పాటు చేయించి పనులను ప్రారంభించారు. గ్రామంలోని మురికి నీరు అంతా పాఠశాల సమీపంలో నిల్వ ఉండటంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. పరిస్థితిని గమనించిన టిడిపి నాయకులు సొంత నిధులు వెచ్చించి జెసిబి ఏర్పాటు చేయించి మురికి నీరు పరిశుభ్రమయ్యే; మార్గాన్ని జెసిబి తో చేయించారు. పాఠశాలకు వెళ్లే రోడ్డు మార్గం లో మురికి నీరు నిల్వ ఉండి రహదారికి అడ్డంగా ఉండటంతో మురికి నీరు వెళ్లేందుకు గొట్టాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పరిసర ప్రాంత గ్రామస్తులు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలి

**– జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదేశం**




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

సులభతర వాణిజ్య విధానం ( ఈఓడిబి) లో దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానం పొందడానికి 2024 -25 లో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 16 శాఖలకు అనుమతుల కోసం దరఖాస్తులు చేసిన 2360 యూజర్స్ ను తమ శాఖలకు చెందిన నోడల్ అధికారులు సంప్రదించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ( ఈఓడిబి) సర్వే లోయూజర్స్ పాజిటివ్ గా స్పందించేలా చేయాలని, దరఖాస్తులను నిర్దిష్ట గడువు సమయం వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేయాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియ ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ ( డిఐఈపిసి) సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రకాల రాయితీలకు 63 క్లెయిములకు 93.32 లక్షల రూపాయలను మంజూరు చేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఒంగోలు రాంప్ పథకం ద్వారా జిల్లాలో నాలుగు నియోజక వర్గాల లో నిర్వహించిన ఉదయం వర్క్ షాప్ లను,పిఎంఈజిపి పథకం ను కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిశ్రమ సంస్థ మేనేజర్ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో శాతం రాయితీ కల్పించాలి

**– జిల్లా కలెక్టర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి**

**– ఏడాది పాలన పూర్తి చేసుకున్న కలెక్టర్‌కు అభినందనలు**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల్లో 50 శాతం రాయితీ అవకాశం కల్పించాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్ వి బ్రహ్మం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ గా ఏ.తమీమ్ అన్సారియా బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు స్థానిక కలెక్టర్ చాంబర్లో శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్ వి బ్రహ్మం మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే కలెక్టర్ తమీమ్ అన్సారియా అని కొనియాడారు. 'బంగారు బాల్యం. కార్యక్రమానికి స్కోచ్ అవార్డ్ సాధించటం సంతోషంగా ఉందన్నారు. పి-4 కార్యక్రమ ప్రత్యేక మార్గదర్శిగా కలెక్టర్ వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాధిత కుటుంబాలను దత్తత తీసుకోవాలనే నిర్ణయం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎతమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదం లో నడిపించడానికి మీడియా పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అందరి సహకారంతో జిల్లాను ప్రగతి పదంలో నడుపుతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ రాయితీ, కోసం డిఇఒకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇస్తామని, ఉత్తర్వులు అమలు



చేయాలని డిఇఒ ద్వారా మండల విద్యా శాఖాధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సినియర్ జర్నలిస్టులు ఫైరోజ్ బేగ్, పి.విజయభాస్కర్ రెడ్డి, రవికిరణ్, ఎం.అంజయ్య, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు వి. భక్తవత్సలం, జిల్లా కార్యదర్శి దాసరి సునీల్, కోశాధికారి వి.కోటయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ ఖుషీ దా, జిల్లా కమిటి సభ్యులు ఎం.ప్రసాద్ బాబు, ప్రచార కమిటీ కార్యదర్శి ఎల్.రాజు, బోడ్డు శ్రీనివాసరావు, పి.శ్రీనివాస్ కెమెరామెన్ టి.బాలాజి కుమార్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సీఐటీయూ పిలుపు -జూలై 9న జరుగు గుడ్లూరు భారీర్యాలీకి కార్మికవర్గం పాల్గొనాలని పిలుపు.**



**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 27**

వచ్చేనెల అనగా జులై 9వ తేదీన దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం పొట్లూరు గ్రామంలో, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సెక్టర్ మీటింగ్, బర్రె తిరుపతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ మీటింగ్ లో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా, అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన మండిపడ్డారు. తల్లికి వందనం అంగన్వాడి పిల్లలకు వేయకుండా వీరికి మొండి చేయి చూపించారన్నారు. సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగి 12000 జీతం అని నమోదు అయినందున, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి రాకుండా పోతున్నాయన్నారు. రోజుకు 12 గంటలు పని చేయాలని చెప్పేసి రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించడం వలన, కార్మికులపై పని భారం పెరిగి ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలను నిరసిస్తూ, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అన్ని యాప్ లు రద్దుచేసి ఒకే యాప్ కింద తీసుకురావాలని, తల్లికి వందనం అంగనవాడి పిల్లలందరికీ వర్తింపజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 4 లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ, జూలై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా, అంగన్వాడీ సెంటర్లు మూసివేయాలని ఆయన పిలుపునిచ్చారు. జూలై 9వ తేదీన గుడ్లూరు లో జరిగే భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, సెక్టర్ లీడర్లు కొమరగిరి సునీత, చేవూరు వరలక్ష్మి, పాటి కృష్ణకుమారి, రమాదేవి, ఈశ్వరమ్మ, ప్రసన్న, మాలకొండమ్మ, పద్మశ్రీ, విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ తో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ భేటీ

**– ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి**




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఉండవల్లి లోని ఆయన నివాసంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు భేటీ అయ్యారు. ఈ భేటీలో జనార్దన్ పలు అంశాలను మంత్రి లోకేష్ తో చర్చించారు. ఒంగోలు నియోజకవర్గం తోపాటు ప్రకాశం జిల్లా లోని పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ప్రధానంగా జిల్లా లోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధి కి నిధులు, టీచింగ్ స్టాఫ్ సమస్య ను తీర్చాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర లో భాగంగా హామీ ఇచ్చిన అండరగ్రౌండ్ డ్రైనేజ్ త్వరగా మంజూరు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం, దానికి సహకారం అందించాలని లోకేష్ కు విజ్ఞప్తి చేసినట్లు జనార్ధన్ తెలిపారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధిలో తన పూర్తి సహకారం ఉంటుందని ఈ మేరకు లోకేష్ హామీ ఇచ్చినట్లు జనార్ధన్ తెలిపారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మాచర్ల మండల ఎంపీపీగా మనీషా..!

## సర్వసభ్య సమావేశంలో బాధ్యతలు స్వీకరణ..!

**మాచర్ల: జూన్ 27 (పెన్ పవర్)**

మాచర్ల రూరల్ మండల ఎంపీపీగా పరిమళ మనీషా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జమ్మలమడక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఉన్న మనీషాను ఇంచార్జ్ ఎంపీపీగా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఇచ్చిన ప్రొసిడింగ్స్ కాపీని



ఎంపీడీవో ఫణీంద్ర ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ గణంకాలను అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరించిన మనిషాను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం ఎమ్మెల్యే డా.అరవింద బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 27**

నరసరావుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజావేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజల వద్ద నుండి 127 వినతి పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు ప్రజల సమస్యలు తెలుసుకొనుటకు ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని, ప్రజల వద్ద నుండి ఇంటి స్థలాలు, పింఛన్ వంటి వినతి పత్రాలు వస్తున్నాయని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని, నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, బిజెపి అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ, టిడిపి నాయకులు గట్టుపల్లి సత్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ఫీజుల విషయంలో జీవో నెంబర్ 53, 54 నిబంధనలు పాటించాలసిందే

### జాతీయ వినియొగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు



**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జూన్, 27**

జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల ఫీజులు వసూళ్లపై జరిగిన అత్యవసర సమావేశమునకు డాక్టర్ చదలవాడ హరిబాబు హాజరై ప్రసంగిస్తూ విచ్చలవిడిగా అధిక ఫీజులతో విద్యను పూర్తిగా వ్యాపారం చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాల్సిందేనని కోరారు. ఈ సమావేశమునకు బీరాల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. హరిబాబు ప్రసంగిస్తూ మునిసిపాలిటీ ప్రాంతాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పదివేల రూపాయల నుండి 18 వేల రూపాయలు లోపు ఫీజులు వసూలు చేయాల్సి ఉందని, ఆ వివరాలు నోటీస్ బోర్డ్ లో తప్పనిసరిగా పాఠశాల యాజమాన్యం ఉంచాలని, నిబంధనలు పాటించని పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని వాటి లైసెన్సును రద్దు చేయవలసిందిగా హరిబాబు డిమాండ్ చేశారు. నాగేశ్వరావు ప్రసంగిస్తూ నిబంధనలకు అనుగుణముగా క్రీడా మైదానాలు కనీస సౌకర్యాలైన లైబ్రరీలు ఉండాలని అగ్నిమాపక వ్యవస్థ విద్యార్థులను బట్టి పరికరాలు అమర్చాలని సరైన మరుగుదొడ్లు తాగునీటి సౌకర్యం కల్పించవలసిన బాధ్యత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలదే అని అన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యురాలు గాయకోటి బేబీ సరోజిని ప్రసంగిస్తూ విద్యార్థుల సంఖ్యను బట్టి ఎనిమిది వందల నుండి 2200 చదరపు మీటర్ల క్రీడా మైదానము ఉండాలి అనే నిబంధనను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం విస్మరించిందన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యురాలు మునిపల్లి కవిత ప్రసంగిస్తూ ఈ టెక్నో, ఒలంపియాడ్, ఐఐటి, జేఈఈ వంటి పేర్లతో తరగతులు నిర్వహించటం నిషేధమైనప్పటికీ వాటిని ప్రోత్సహిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుపోవటంపై బాధాకరమన్నారు.

# పురాతన ఆలయాలకు నూతన సొగబులు..!

## చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి అడుగులు

## చారిత్రాత్మక సంపదను కాపాడుదాం..! -మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల: జూన్ 27 (పెన్ పవర్)**

నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పురాతన ఆలయాలకు నూతన సొగబులు తీసుకొచ్చేందకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుంది అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయాల అభివృద్ధికి ఎండోమెంట్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్షించారు. అంతరాలయం, వెలపల వైపు ఉన్న కట్టడాలను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన పురాతన కట్టడాల స్థానంలో నూతన కట్టడాలను నిర్మించేందకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆలయానికి ఉత్తరం దిక్కున ఉన్న రథశాల పక్కన గోడను తీసివేసి.., ప్రతి వైకుంఠ ఏకదశికి భక్తులకు ఉత్తర ద్వారా దర్శనార్థం కల్పించేలా ఏర్పాట్లు చేస్తే ఎలా ఉంటుందని అధికారులతో ఎమ్మెల్యే ప్రస్తావించారు. అలానే ఆలయంలో శాస్త్ర విరుద్ధంగా ఉన్న వాటిని శాస్త్రోక్తంగా నిర్మించాల్సిన కట్టడాలను గురించి అధికారులతో చర్చించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడారు.





**చారిత్రాత్మక సంపదను కాపాడుకుందాం..!...:** పల్నాడు అంటే పౌరుషాలకే కాదు.., చారిత్రాత్మక కట్టడాలకు, సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు అని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. నియోజకవర్గంలో సత్రశాల, ఎత్తిపోతల, నాగార్జున సాగర్ కొండపై ఉన్న బౌద్ధారామాలు చరిత్రకు ఎంతో ప్రసిద్ధి చెందినవి అని ఆయన పేర్కొన్నారు. వీటి పునరుద్ధరణకు అవసమైన నిధులు కేటాయించాలని గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి,వినతిపత్రం సమర్పించామన్నారు. స్పందించిన చంద్రబాబు.. పురాతన ఆలయాలు, చారిత్రాత్మకట్టాడాలను రక్షించేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తునని ఆయన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డీఈ సిహెచ్ శ్రీనివాసులు, ఏఈ జయప్రకాశ్,ఆలయ అర్చక బృందం, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయలసీమ బిడ్డ అయిన చంద్రబాబుపై రాయలసీమ వాళ్ళు ఎదురు తిరుగుతున్నారు..

## చింతామోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 27**

అమరావతి అవినీతికి రాజధాని. అమరావతి కార్పొరేట్ల రాజధాని. దేవతల రాజధాని అని చంద్రబాబు నాయుడు అంటారు. కానీ నిన్నా, మొన్నా , నేను చింతామోహన్ అమరావతి అంతా తిరిగాను. ఒక్క దేవత కానీ, ఒక్క గుడి కానీ నాకు కనిపించలేదు. 23 జిల్లాల వాళ్లు అమరావతిని ఇష్టపడడం లేదు. నేను అమరావతికి వ్యతిరేకం కాదు. న్యూట్రల్ గా ఉంటాను. తిరుపతిలో ఒక రాయలసీమ నాయకుడు వచ్చి ఉద్యమాన్ని చేపడుతామని అన్నాడు. భువనేశ్వర్ లో రాజధాని ఉంది. బెంగళూరులో రాజధాని ఉంది. చెన్నైలో రాజధాని ఉంది. వేల ఎకరాలు భూముల తీసుకోలేదు అక్కడ. 30 వేలు ఎకరాలుపైగా రైతుల నుంచి తీసుకున్నారు. ఇప్పటివరకు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు కూటమి ప్రభుత్వం. మూరేడు మట్టి తీస్తే, చారెడు నీళ్లు వస్తావుంది. అమరావతిలో 50 ఎంత స్థల భవనాలను కట్టాలంటే పదింతలు నిర్మాణ ఖర్చు పెరుగుతాది. చంద్రబాబు హయాంలో నాలుగైదు బిల్డింగులు కట్టినా, ఆపై వచ్చే వాళ్ళు మరో ప్రాంతం అనరని గ్యారెంటీ ఏంటి?? ఒక మంత్రి భూములు ఇస్తాం. మాకేమి ఇస్తారని అడుగుతున్నారు. అమరావతి భూ కేటాయింపుల్లో ముడుపులు తీస్తున్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ పోలవరం పూర్తి కాకముందే, బనకచర్ల అనే మరో కొత్త ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం తెరమీదకు తెచ్చింది. బనకచర్లతో లిఫ్ట్ ఇరిగేషన్ తెస్తారంటా!? లిఫ్ట్ ఇరిగేషన్ ఎందుకయ్యా? తెలంగాణ వాళ్లు బనకచర్లను ఒప్పుకోవడం లేదు. డబ్బుల కొరకు బనకచర్ల తేవద్దు. అంజయ్య ముఖ్యమంత్రిగా పోలవరం ప్రాజెక్టును చేపట్టారు. చంద్రబాబు పాలనలో పోలవరం ప్రాజెక్టును ఎంతవరకు పూర్తి చేయగలిగారు?? 90 శాతం ఎమ్మెల్యేలు, మంత్రులు డబ్బో...డబ్బో... అంటున్నారు. గుంటూరు జిల్లాలో చాలా ఎస్సీ కాలనీల్లో తిరిగాను. ఏ ఒక్క ఎస్సీ కైనా చంద్రబాబు సహాయం చేశాడా?? అని అడిగాను. 14 సంవత్సరాలు సీఎంగా, ఏపీకి, 26 జిల్లాలకు, తన సొంత నియోజకవర్గ కుప్పంకు చంద్రబాబు నాయుడు చేసింది ఏమిటి? తల్లికి వందన%ళి% డబ్బులు బ్రాందీ అంగళ్లకు వెళ్ళింది. పేద బిడ్డల చదువుకు ఉపయోగపడలేదు. ఆ డబ్బును నేరుగా విద్యార్థులు చదువుతున్న కాలేజీలు, స్కూళ్ల కు జమ చేస్తే బాగుంటుంది. హైదరాబాదుకు నేనేదో చేశానని చంద్రబాబు నాయుడు చెప్పుకుంటాడు. నిజానికి మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక విధానాల వల్ల, హైదరాబాద్ వాతావరణ పరిస్థితుల వల్ల కంపెనీలు వచ్చింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టును తెచ్చి 25 వేల ఎకరాలకు సాగునీరు కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. శ్రీశైలం ప్రాజెక్టు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, శ్రీ సిటీ, శ్రీహరికోట కాంగ్రెస్ పార్టీ తెచ్చింది. ప్రజాస్వామ్యం. ఇందిరా గాంధీ



ఉన్నప్పుడు పత్రిక స్వేచ్ఛ లేదని కొందరు అంటున్నారు. నిజానికి ఇప్పుడు బిజెపి పాలనలో పత్రికా స్వేచ్ఛ ఉన్నదా?? ఉంటే చెప్పండి. జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాయగలుగుతున్నారా?? గిరిజనుల పురుషాంగాలను కోయడం ప్రజాస్వామ్యం అంటారా?? బిజెపి పాలనలో విదేశాంగ విధానం ఎట్లా ఉంది?? ప్రధాని వేసుకునే షూలు రెండు లక్షలు. కోట్ల రూపాయలు విలువైన బట్టలు ప్రధాని వద్ద ఉన్నది. విద్యా విధానం పేద పిల్లలు ఇంగ్లీష్ నేర్చుకోవడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు, మైనారిటీలు చదువుకోవడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదు. రాజీవ్ గాంధీ ప్రధానిగా, నూతన విద్యా విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. ప్రతి గ్రామంలోనే కాదు, కుగ్రామంలో కూడా ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాము. ప్రతి పేద బిడ్డ, ప్రతి రైతు కూలీ బిడ్డ చదువుకోవాలని పాఠశాలలను కాంగ్రెస్ పార్టీ తెచ్చింది. ఏపీలో 35 వేల పాఠశాలలు ఏర్పాటు చేశాము. గత సంవత్సరం 5000 పాఠశాలలు, ఈ ఏడాది మరో 5000 పాఠశాలలు ఓటమి ప్రభుత్వం తగ్గించింది. రాబోవు ఐదు సంవత్సరాల్లో ప్రాథమిక పాఠశాలల సంఖ్యను పదివేలకు కుదించాలని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. పేద బిడ్డలకు, రైతు కూలీ బిడ్డలకు విద్యను దూరం చేస్తే, ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నాను. ఎస్సీలకు, ఎస్టీలకు, ఓబీసీలకు, మైనార్టీలకు కూటమి ప్రభుత్వంలో అన్యాయం జరుగుతావుంది. ఓబీసీలకు పెద్దపీట వేశామని చెప్పుకుంటాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఆయన నియోజకవర్గం కుప్పంలో ఒక ఓబీసీ మహిళను చిన్న అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి దుర్మార్గంగా కొట్టారు. తెనాలిలో ఒక దళిత యువకుడ్ని కొట్టారు. పోలీసులకు కొట్టే హక్కు ఎవరిచ్చారు?? అరకు ఖనిజ సంపదపై కోటీశ్వరుల కన్ను పడ్డది. గిరిజనుల పురుషాంగాలను కోసి, వారిని అక్కడి నుంచి తరిమేసి, ఆ ఖనిజ సంపదను దోచుకోవాలని కుట్ర పన్నుతున్నారు.

# మాజీ ముఖ్యమంత్రికి సెక్యూరిటీ ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు -రాచకొండ లక్ష్మయ్య..



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 27**

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భద్రతపై ప్రభుత్వం కల్పిత ఆరోపణలు చేస్తుంది.ప్రతిపక్ష నేత కాకపోయినా జగన్మోహన్ రెడ్డి కు మాజీ సీఎంగా భద్రత.సైకో మూకలతో జగన్మోహన్ రెడ్డి పర్యటనలు, ప్రభుత్వంపై బుకాయింపులు జగన్మోహన్ రెడ్డి తన కార్యకర్తను స్వయంగా కారు కింద తొక్కించి, ప్రభుత్వంపై నిందలు. ప్రొటోకాల్ ప్రకారం జగన్మోహన్ రెడ్డి కు పోలీసులు భద్రత కల్పిస్తున్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన జగన్మోహన్ రెడ్డికి భద్రతా వివరాలు.రాప్తాడు, సత్తెనపల్లి, తెనాలి, పొదిలి, గుంటూరు, కడప, పులివెందుల, సత్యసాయి జిల్లాల్లో పూర్తి భద్రత. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు అడిషనల్ ఎస్పీ నుంచి హోంగార్డ్ వరకు సిబ్బంది, రాప్తాడు పర్యటనలో 506 మంది సిబ్బంది, ఐదు స్పెషల్ పార్టీ టీమ్‌లు, రెండు ఏపీఎస్పీ బెటాలియన్ టీమ్‌లు. సత్తెనపల్లి పర్యటనలో 679 మంది సిబ్బంది, 15 రోప్ పార్టీలు.గుంటూరు మిర్చియార్డ్‌లో 123 మంది పోలీసులు, రెండు రోప్ పార్టీలు.తెనాలి పర్యటనలో 122 మంది పోలీసులు, రోప్ పార్టీలతో భద్రత. పొదిలి పర్యటనలో 156 మంది పోలీసులు, రోప్ పార్టీలతోసెక్యూరిటీ.పులివెందుల ఇంటి వద్ద 71 మంది పోలీసులు, రోప్ పార్టీలు.త్వరలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనకూ భద్రతా ఏర్పాట్లు.రప్పా రప్పా కామెంట్లను సమర్థించిన జగన్మోహన్ రెడ్డి అండతో సోషల్ మీడియాలో రెచ్చిపోతున్న వైసీపీ కార్యకర్తలు. తీరు మార్చుకోని సైకో బ్యాచ్ పై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి హోం మంత్రి వంగలపూడి అనిత కి పత్రిక పూర్వకంగా జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య కోరుతున్నారు.




# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తాం..

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 29.**

సౌత్ ఆఫ్రికా జనసేన టీం న్యూ కోర్ కమిటీ ఆర్గనైజేషన్ గా రిజిస్టర్ చేసుకున్న శుభ సందర్భంలో కోర్ కమిటీ సభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ని చేయాలని నిశ్చయించుకుంటూ మా కమిటీ ని ఆమోదించి మేము చేసే సేవ కార్యక్రమాలని ప్రోత్సహించాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని కోరుకుంటూ ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నాము. కోర్ కమిటీ సభ్యులు , చైర్మన్ సీతారామ రావు కోనే,ప్రెసిడెంట్, గనిమి శెట్టి శ్రీనివాసరావు ,డిప్యూటీ ప్రెసిడెంట్ ,అనిల్ సత్య పారెపల్లి,జనరల్ సెక్రటరీ:-రాజగోపాల్ పసుపులేటి, సెక్రటరీ,సుధీర్ బోనం, ట్రీసురేర్ కాశీఈశ్వరి బచ్చు ఎగ్జిక్యూటివ్ ప్యానల్ సభ్యులు:-నిర్మల్ నల్లు,విష్ణు కోడె,కళ్యాణ్ బత్తిన,వెంకట జగన్ మోహన్ రావు కోన.

# నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, జూన్ 27:**

ఈ సందర్భంగా ఈ ఏడాదిలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అందించిన సహకారానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియచేశారు. భవిష్యత్తులో కందుకూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు.

# వీధి దీపాలకు మరమ్మత్తులు





కందుకూరు పెన్ పవర్, జూన్ 27

మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేశారు. అదేవిధంగా ఓవర్ హెడ్ ట్యాంక్ ను క్లోరినేషన్ చేయించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

# ఘనంగా సక్షమ్ స్థాపన దినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, జూన్ 27**

సక్షమ్ స్థాపన దినోత్సవం సందర్భంగా కందుకూరు లో సక్షమ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు డివిజన్ సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మొదటగా అమర జీవి పొట్టి శ్రీరాములు కు, భరతమాత, సంత్ తులసీ దాస్, అష్టావక్ర మహర్షి, హెలెన్ కెల్లర్ లకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దివ్యాంగుల పట్ల చిన్న చూపు కానీ, జాలి కానీ అవసరం లేదు కేవలం వారిలో వున్న నైపుణ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించాలి అని అన్నారు. దేశం యొక్క సమగ్రాభివృద్ధి దివ్యాంగుల అభివృద్ధి లేకుండా జరగదని అన్నారు. వారి ఐఏఎస్ శిక్షణ లో భాగంగా ముస్సోరి లో వారు తెలుసుకున్న విషయాలు చెప్పారు. ఈ రోజు హెలెన్ కెల్లర్ జయంతి కావున ఆమె జీవిత చరిత్ర లో కొన్ని అంశాలు చెప్పారు. సక్షమ్ కందుకూరు దివ్యాంగ సేవాకేంద్రం ద్వారా కేంద్ర ప్రభుత్వ సంస్థ అలెంకో తయారు చేసిన దివ్యాంగులకు సంబంధించిన బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, వాకర్లు, వినికిడి యంత్రములను దివ్యాంగులకు అందచేశారు. కందుకూరు పట్టణ ఎస్సై పులి శివ నాగరాజు కందుకూరు లో ఎంతో కాలంగా పేదలకు, దివ్యాంగులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న వివిధ సంస్థలు, వ్యక్తులకు సన్మానం చేశారు. సక్షమ్ ఆంధ్ర రాష్ట్ర సభ్యులు చన్నా వెంకట రామాంజనేయులు సక్షమ్ సంస్థ దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కందుకూరు డిగ్రీ కళాశాల హిందీ ఉపన్యాసకులు ధూళిపాళ రాఘవ శర్మ హెలెన్ కెల్లర్ జీవిత విశేషాలు చెప్పారు. దృష్టి, శ్రవణ బాధితురాలు అయినప్పటికీ ఆమె అమెరికా సెనేట్ లో గెలుపొంది స్త్రీల విద్య, హక్కుల కోసం ప్రపంచ దేశాలు అన్నీ పర్యటించి చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థలు, పట్టణ ప్రజల కు కందుకూరు సక్షమ్ దివ్యాంగ సేవాకేంద్రం తరపున చన్నా వెంకట రామాంజనేయులు కృత్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి టీడీపీ ఎజెండా, విధ్వంసం వైసీపీ ఎజెండా

**కొండపి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి హయాంలోనే**

**రప్పా రప్పా నరుకుతాం అన్న వ్యాఖ్యలు జగన్ సమర్థించడం సిగ్గుచేటు**

**వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ కి బుద్ధి రాలేదు**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం జూన్ 27**

అభివృద్ధి టీడీపీ ఎజెండా అయితే విధ్వంసమే వైసిపి ఎజెండా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో నూతన గ్రామ సచివాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి పాలనలోనే. ఈ గ్రామంలో దామచర్ల ఆంజనేయులు తారు రోడ్డు వేస్తే వైసీపీ కార్యకర్తలు ఆ రోడ్డును తవ్వేశారు. ఇంతకంటే హేయమైన చర్య మరొకటి లేదు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నాం. ఫించన్లు పెంచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం.రప్పా రప్పా నరుకుతాం అన్న వైసీపీ కార్యకర్తల వ్యాఖ్యలు జగన్ సమర్థించడం సిగ్గుచేటు.అమరావతి మహిళల్ని అసభ్యకరంగా మాట్లాడిన వారిని జగన్ వెనకేసుకొచ్చారు. వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా జగన్ కి బుద్ధి రాలేదని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం

**కందుకూరు పెన్ పవర్, జూన్ 27**

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అట్టహాసంగా బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లిన 11 మంది ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సేవలను గుర్తు చేసుకుని అభినందించారు. గతంలో మన పాఠశాల ప్రగతికి వారు చేసిన కృషి, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం వేసిన తీరు ఎంతో అభినందనీయం అని అన్నారు. వారి బోధన కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాలేదు, విద్యార్థులందరికీ జీవిత విలువలను నేర్పించింది. మన పాఠశాల అభివృద్ధిలో వారి పాత్ర, కృషి వెలకట్టలేనివి అని అన్నారు. ఈ సందర్భంగా, పూలదండలు, శాలువాలు, జ్ఞాపికలు (గిఫ్ట్) బహుకరించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం మొత్తం పాల్గొని, బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలను గొప్పగా కీర్తించారు. వారు చేసిన సేవలు మన పాఠశాలకు చిరస్మరణీయం అని అన్నారు. వారి భవిష్యత్ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు వెళ్లే చోట కూడా ఇదే అంకితభావంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం రమణయ్య, స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలలో తల్లపనేని శ్రీనివాసరావు, మురళీకృష్ణ, విప్రనారాయణ తదితరులు ఉన్నారు.



# మార్కాపురం అభివృద్ధికి సహకరించండి

**సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కందుల**



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 27**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ని కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలతో కూడిన పత్రాన్ని అందజేశారు. పట్టణం నుండి రైల్వేస్టేషన్ రోడ్, మార్కాపురం నుండి తర్లుపాడు రోడ్, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ కాలనీ లో త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, దూపాడు సాగర్ కుడి కాలువ నుంచి మార్కాపురం పట్టణానికి త్రాగునీరు, పైపులైన్ అభివృద్ధి వంటి పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటికి నిధులు కేటాయించి, త్వరగతిన పూర్తి చేయటానికి ఆదేశించాలని కోరారు.వాటి పై బాబు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వీటన్నిటిపై దృష్టి సారించి నిధులు కేటాయిస్తామని హామీ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# వీరయ్య హత్య కేసులోని ఇద్దరు నిందితుల పరారీ యత్నం - కేసు నమోదు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 27**

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన వీరయ్య హత్య కేసులోని ముద్దాయిలు బూరగుంట్ల వినోద్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు, ఓబిలి నాగరాజు తండ్రి శ్రీను, ఆళ్ల సాంబశివరావు తండ్రి అంజయ్య, గొల్ల రిత్వేంద్ర బాబు ట నాని తండ్రి శ్రీనివాసులు లను దర్యాప్తు అధికారైన ఒంగోలు డిఎస్పీ రావిపాటి శ్రీనివాసరావు గత నాలుగు రోజులుగా పోలీస్ కస్టడీకి తీసుకొని వారిని విచారించారు. వారిలో వినోద్ కుమార్, సాంబశివరావులను విచారించే సమయంలో వారు తెలిపిన వివరాలు మేరకు వారు హైదరాబాద్ వెళ్లి ముప్పా సురేష్ ని ఇంట్లో కలిసినట్లు, ఆ సమయంలో సురేష్ కుటుంబ సభ్యులు కూడా ఉన్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి కూడా పూర్తి వివరాలు కొరకు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వినోద్ కుమార్ కు ముప్ప సురేష్ తన వ్యాపార డైరెక్టర్ ద్వారా సుమారు లక్ష రూపాయల వరకు ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేసినట్లు తెలిపారు. శుక్ర వారం మధ్యాహ్నం ఓబిలి నాగరాజు, గొల్ల రిత్వేంద్ర బాబులను డిఎస్పీ విచారణ నిమిత్తం బయటకు తీసుకుని వెళ్ళగా, ఆ సమయంలో ఓబిలి నాగరాజు తన బట్టల బ్యాగును పడవేసిన ప్రదేశం చూపిస్తానని చెప్పి లింగారెడ్డి అపార్ట్మెంట్ వీధిలో చివరిగా మంగమూరు రోడ్డు కలిసే వద్ద కాలవ దాకా తీసుకువెళ్లినట్టు, తర్వాత వారిని జీపులో ఎక్కిస్తుండగా వారిద్దరూ పోలీస్ వారిని నెట్టి పారిపోవుటకు కొంత దూరం పరిగెత్తగా, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి వారిని తిరిగి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై గార్డ్ ఇంచార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంను సందర్శించిన ఎమ్మెల్యే డా.చదలవాడ





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 27**

నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం విద్యుత్ శాఖ ఎస్ఈ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విద్యుత్ అధికారుల సమావేశంలో పాల్గొని కోటప్పకొండ నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నుండి కొండపై ఉన్న బాలకోటయ్య దేవస్థానం వరకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయలని ఆదేశాలు జరిచేసారు. విద్యుత్ సరఫరా మిగతా సాంకేతిక సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి భక్తుడు పర్యాటనకు ఇబ్బందులు పడకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేవస్థాన ప్రాంతాల్లో రాత్రివేళల్లో సరైన వెలుతురు ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా ర్యాలీ...

### డ్రగ్స్ నివారణ - యువత రక్షణ...

### డ్రగ్స్ వద్దు, చదువే ముద్దు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 27**

పల్నాడు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేటలో శుక్రవారం "డ్రగ్స్ నివారణ - యువత రక్షణ" అనే నినాదంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పల్నాడు రోడ్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ వరకు ర్యాలీ కోనసాగింది. ఈ ర్యాలీలో, ఆర్డి డి ఒ శ్రీలత, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, డిఎస్పీ నాగేశ్వరరావు మరియు విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు పాల్గొని "డ్రగ్స్ వద్దు బ్రో - డ్రగ్స్ వద్దు, చదువే ముద్దు" అంటూ ప్రజల్లో అవగాహన కలిగించే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.చదలవాడ మాట్లాడుతూ యువత మత్తులో మునిగితే, దేశ భవిష్యత్తు చీకటిలో మునుగుతుంది అందుకే మత్తును త్రోసి వేయాలి, మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. యువత దేశ భవిష్యత్తు మాదక ద్రవ్యాల వలయంలో చిక్కుకోకుండా చైతన్యవంతులుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా డ్రగ్స్‌పై పోరాటం చేయాలి అని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వాడకాన్ని సమూలంగా అరికట్టాలంటే విద్య, పోలీస్, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, పట్టణ ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

### గత పాలకులు చెత్తపై పన్నులేస్తే..

# చంద్రబాబు చెత్తనుంచి సంపద సృష్టిస్తున్నారు

### ప్లాంట్ లో చెత్త నుంచి విద్యుత్ తయారీ యూనిట్ పరిశీలించిన ముఖ్యమంత్రి :ప్రత్తిపాటి.

### అక్టోబర్ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డులన్నీ పచ్చదనంతో కళకళలాడాలన్న సీఎం : ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 27:**

చిలకలూరిపేట: గత పాలకులు చెత్తపై పన్నులేసి ప్రజల్ని దోచుకుంటే.. చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తూ, ప్రజలకు ఆదాయం వచ్చేలా చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. ఆర్వీఆర్ జేసీ కళాశాల యాజమాన్యం.. ఏపీ పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన జాతీయస్థాయి ఏఐ హ్యాకథాన్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, కార్యక్రమానంతరం సమీపంలోని వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించి చెత్త నిర్వహణపై అధికారులకు పలు కీలకసూచనలు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. డంపింగ్ యార్డ్ ల నుంచి తరలించే చెత్తను తడి...పొడి గా వేరుచేసి విద్యుత్ ఉత్పత్తితోపాటు.. సేంద్రీయ ఎరువు తయారీ విధానాల్ని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారని ప్రత్తిపాటి తెలిపారు. రోజుకి 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారన్నారు. అక్టోబర్ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డ్ ల్లో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించడానికి వీల్లేదన్న ముఖ్యమంత్రి.. వాటిని సుందరీకరించి ప్రజలకు మంచి ఆహ్లాదాన్ని అందించే పార్కుల్లా తీర్చిదిద్దాలని అధికారుల్ని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకులు చెత్తపై పన్నులేసి ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తే, చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తూ ప్రజలకు పంచుతున్న తీరు ఆయన ఆలోచనావిధానం.. గొప్ప పనితీరుకు నిదర్శమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్లాంట్ పరిశీలించిన వారిలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, వివిధ శాఖల చైర్మన్ లు, అధికారులు ఉన్నారు.

# పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం, ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 29**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ సంపత్ నగర్ ఎక్స్టెన్షన్ కొబ్బరి తోట మెయిన్ రోడ్డు నందు 99.85 లక్షలతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లకు, 22వ డివిజన్ లోని శ్రీనివాసరావు పేట మాచర్ల బజార్ నందు 22.50 లక్షలతో సిసి డ్రైన్లు, కల్వర్టు నిర్మించుటకు మరియు శ్రీనివాసరావుపేట రిజర్వాయర్ ప్రాంగణంలో 17 లక్షలతో ప్రహరీ గోడ మరియు టాయిలెట్స్ నిర్మించుటకు మొత్తం 1.39 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎప్పటి నుండో అభివృద్ధికి నోచుకొని డివిజన్ల మీద దృషి పెట్టి అభివృద్ధి పనులు చేస్తున్నామని, సాక్షాత్తు గత మాజీ మేయర్ ఇక్కడ 20 డివిజన్ కు కార్పొరేటర్ గా వ్యవహరిస్తూ, పేదవారు ఎక్కువగా నివసించే కొబ్బరితోట ప్రాంతంలో కనీసం రోడ్లు, డ్రైన్లు కూడా వేయని అసమర్థుడు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. అదే విధంగా శ్రీనివాసరావుపేట ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి మునిగిపోతాయని, గడిచిన 5 ఏళ్లలో ఇక్కడ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, తాము అధికారంలో వచ్చిన తరువాత 22 డివిజన్ లో లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఈ రోజు మాచర్ల బజార్, శ్రీనివాసరావుపేట రిజర్వాయరు ప్రాంతంలో 17లక్షలతో ప్రహరీగోడ మరియు టాయిలెట్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని, మిగిలిన ప్రాంతాల్లో పనులు వేగవంతం చేసి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు 4రోజులు ముందుగా రేషన్ బియ్యం జూలై నెలకు సంబంధించిన 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ జూన్ 26 నుండి ప్రారంభించటం జరిగిందని, వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం జూన్ నెలలో ప్రత్యేక చర్యలు తీసు కున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుర్ వలి, తన్నీరు కృష్ణ, రబ్బానీ,షేక్ షరీఫుదిన్, అప్పిశెట్టి రంగ, షేక్ రఫీ, చింతకాయల రామారావు, చింతకాయల సాయి, కొర్రపాటి నాగేశ్వర రావు,ఆళ్ల హరి, బీడింగ్ సుభాని, రామిశెట్టి వెంకటేశ్వర్లు, చాంద్ , ఇమ్రాన్, టెనెట్ హౌస్ బాబు,ఈగ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంభవించే వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి -జిల్లా కలెక్టర్





**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం,జూన్, 27:**

జిల్లాలో సంభవించే వరదలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వరదల సంసిద్ధతపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో సంభవించిన వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తగిన విధంగా ముందస్తు చర్యలను చేపట్టాలన్నారు. ఈ క్రమంలో ఆయన బందరు, ఉయ్యూరు, గుడివాడ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారా అని ముగ్గురు ఆర్డీవోలను ఆరా తీయగా, ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ముఖ్యంగా తీర ప్రాంతంలోని లంక గ్రామాల ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, వారి పశువులను వదిలిపెట్టి పునరావాస కేంద్రాలకు వచ్చేందుకు సిద్ధంగా ఉండరని, పరిస్థితులను వారికి అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కూడా సమావేశాలు నిర్వహించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై చర్చించాలన్నారు. విపత్తుల సమయంలో అవసరమైన లైఫ్ జాకెట్లు, ఇసుక బస్తాలు, తాళ్లు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, దోమతెరలు తదితర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చివరి క్షణంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు పెద్ద మొత్తంలో బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు విక్రయించే వారి ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కాలువలు, చెరువులకు పడిన గండ్లను గుర్తించి తక్షణమే కట్టలను బలోపేతం చేసే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, సహాయ కలెక్టర్ ఫరీద్ జైద్, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు, గుడివాడ, ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బీఎస్ హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, డీఎస్ఓ వి పార్వతి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు

### బిక్కు బిక్కుమంటూ జీవనం

### గన్నవరం నియోజకవర్గం





**విజయవాడ రూరల్, పెన్ పవర్, జూన్ 27**

నున్న శాంతి వనం ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ (జగనన్న కాలనీ) బ్లాక్-1 లో 250 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నారు ఇక్కడ కనీసం వీధి లైట్లు లేనందున రాత్రి వేళల్లో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దింతో ఆ కాలనీ లో జీవనం సాగిస్తున్న ప్రజలు రాత్రి అయితే చిమ్మ చీకట్లోనే నడక సాగిస్తున్నారు ఇదే క్రమంలో రాత్రివేళ బయటకు రావాలంటే బిక్కు బిక్కుమంటూ భయంతో రావాల్సి వస్తుందని వాపోతున్నారు. అలాగే కొన్ని సార్లు పాములు, తేలు కాటుకు గురైన సంఘటనలు ఉన్నాయని వీధి లైట్లు వెలగక పోవటంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎన్ని సార్లు సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, అలాగే పంచాయతీ లో అర్జీ పెట్టుకున్న పంచాయతీ వారు అది మా పరిధిలోకి రాదని చెప్పి చేతులు దులిపేసుకుంటున్నారు. అదే విధంగా కాలనీ లో నివసిస్తున్న మహిళలు, గర్భిణీలు, చిన్న పిల్లలు ఏదైనా పనిమీద కానీ ఆరోగ్య పరంగా కానీ బయటికి రావాలంటే చాలా బయపడుతున్నారు కావున ప్రభుత్వం స్పందించి మా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము.

## సి. సి. రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కటకం

**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూన్, 27**

పెడన పట్టణంలో 8వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులైన10 లక్షల 60 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన సి సి రోడ్డు నిర్మాణ పనులను 8 వ వార్డు కౌన్సిలర్ కటకం. ప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కాగిత రామాంజనేయులు, వార్డు ఎమినిటీ సెక్రటరీ వేముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# సీ మౌత్ ను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి, సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి డిమాండ్







**చీరాల,పెన్ పవర్,జూన్ 27**

ఈపురుపాలెం స్టేట్ కట్ సీ మౌత్ కాలువను ఆక్రమించిన భూ కబ్జా దార్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని, అందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి గారు డిమాండ్ చేశారు. గత పది రోజులుగా సీ మౌత్ ఆక్రమణ పై స్థానిక మత్యకారులు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో శుక్రవారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంద్రా మాలాద్రి, జిల్లా కార్యదర్శి జి.గంగయ్య లతో కలిసి సీ మౌత్ ప్రాంతాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భ్రమరా డెవలపర్స్ వారు చే నిర్మాణం జరుగుతున్న ఆలోహ రిసార్ట్స్ కోసం ఇక్కడ సహజ సిద్ధంగా ఎల్ ఆకారంలో ఉన్న సీ మౌత్ ప్రాంతాన్ని సుమారు 15.35ఎకరాలు %ఆఇఈ% కాలువ భూమిని మాయం చేశారు అని అన్నారు. అంతే కాకుండా కాలువకు సముద్రానికి మధ్యహై టైడ్ లైన్ పరిధిలో ఉన్న సహజ సిద్ధమైన ఇసుక దిబ్బలు కూడా పూర్తిగా తొలగించి పెద్దమొత్తంలో ఇసుక ను తరలించి చదును చేచినట్లు తెలిపారు. దీనితో మాత్యకారుల వృత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది అన్నారు. ఈ ప్రక్రియ అంతా గత ప్రభుత్వం కాలంలో ప్రారంభం అయినా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఈ ఆక్రమణలను తొలగిస్తాం అని వాగ్దానం చేసిన స్థానిక ఎమ్మెల్యే అనంతరం కబ్జాదారులతో కుమ్మక్కయ్యారు అన్నారు. ఇంత విద్వంసం జరుగుతున్నా జిల్లా అధికార యంత్రాంగం కూడా పూర్తిగా భూ కబ్జాదారుల కొమ్ము కాయడం చిగ్గుచేటు అన్నారు. మత్యకారులు ఆందోళనతో ఎంతో కొంత కదిలిన జిల్లా అధికార యంత్రాంగం కమిటీలు పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదు అని అదే సమయంలో అప్రాంతానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వేంకటమురళి గారితో అన్నారు. తక్షణమే ఆక్రమణకు గురైనా ఎల్ ఆకారంలో ఉన్న సీ మౌత్ ను పూర్తిగా పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. కాలువను ఆక్రమించిన వారిపై, ఇసుక దిబ్బలు చదును చేసిన వారిపై, వారికి దొంగ పట్టాలు ఇచ్చిన, సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాత్యకారులకు అండగా సీపీఎమ్ ఉద్యమం చేపడుతాము అన్నారు. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాబురావు, జిల్లా కమిటీ సభ్యులు పీ.కొండయ్య జీ . ఏసుబాబు, వాడరేవు మాజీ సర్పంచ్ ఏరిపిల్లి రమణ, చొక్కా రాంబాబు, పీక్కిడేవిడ్, దోనీ కనకరాజు,జి.తాతారావు, పిక్కి నారాయణ రావు, నూకరాజు, కాశీరావు, పోలయ్య, కృపానగరం, దానవై పేట, చిన బరప, పెదబరప, విజయలక్ష్మి పురం, వాడరేవు గ్రామాల కాపులు వున్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ బాధ్యతలు తీసుకున్న రమేష్





**పెన్ పవర్,జూన్ 27సంతమాగులూరు**

సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్గా తేలప్రోలు రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సంతమాగులూరు మార్కెట్ యార్డ్ పరిధి బల్లికురవ సంతమాగులూరు మండలాలు ఉండగా మండలంలోని పుట్ట వారి పాలెం జంక్షన్ లోని మార్కెట్ యార్డు కార్యాలయంలో రమేష్ బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని మార్కెట్ యార్డు అధికారులు మండల అధికారులు తదితరులు తెలిపారు. మండలంలోని కుందూరు గ్రామానికి చెందిన తేలప్రోలు రమేష్ గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కి అహర్నిశలు కృషిచేసి ఎన్నికలలో పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేశారు. రమేష్ చేసినటువంటి సేవలకు పార్టీ గుర్తించి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంతమాగులూరు మార్కెట్ యార్డు చైర్మన్ గా నియమించడం జరిగింది. దీంతో మార్కెట్ యార్డ్ బాధ్యతలు స్వీకరించిన రమేష్ గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే పరమావదిగా పదిమందికి ఉపాధి కల్పన

**పేదల కుటుంబంలో పెద్దన్న పాత్రలో వేగేశన గాయత్రి పెట్రో పవర్ హెచ్ పి పెట్రోల్ బంక్ నూతన ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్ జె వెంకట మురళి.**









**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 27**

కర్లపాలెం ఎఫ్సీఐ గోడౌన్ రోడ్డు ప్రక్కన హెచ్ పి పెట్రోల్ బంక్ ను జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల బావుడా చైర్మన్ చలగల రాజశేఖర్ బాబు, హెచ్ పి సి యల్ జిఎం ఆదిత్య హరిదాస్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయత్రి పెట్రో పవర్ హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నాయకులతో, వివిధ శాఖల అధికారులతో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, బాపట్ల ఎమ్మార్వో సలీమా,మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పమిడి భాస్కరరావు, బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు సురేష్ నామన శివన్నారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కూటమి నాయకులు, బాపట్ల టిడిపి పార్టీ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# పదవులు బాధ్యతతో నిర్వర్తించాలి..!

## -పార్టీలకు అతీతంగా ప్రాజెక్టులను కాపాడాలి..!

**వెల్దుర్తి: జూన్ 27 (పెన్ పవర్)**

ప్రజలు అందించిన పదవులను బాధ్యతతో నిర్వర్తించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధరణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మండల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ గణంకాలను అధికారులు సభకు వివరించారు. అనంతరం నూతనంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన అలుగుమల్లి సంజీవ్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా పాలన అందించాలని సూచించారు. ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి.., గ్రౌండ్ లెవల్ పరిష్కరిస్తే.., వారికి ఎమ్మెల్యే వద్దకు వచ్చే పని ఉండదని.., బాధ్యతగా ప్రజా సమస్యలను పరిష్కారించాలని కోరారు. అలానే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సుపరిపాలనను చూశారని, మారుమూల పల్లెల్లో సైతం అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని వివరించారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో అర్హులకు పించన్లు అందిస్తున్నామని, ఒకటొవ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని గుర్తు చేశారు.

**పార్టీలకు అతీతంగా ప్రాజెక్టులను కాపాడాలి..!**

మాజీ ఎమ్మెల్యే దుర్గాంబ హయంలో జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తీసుకొచ్చి.., అనేక గ్రామాలకు సాగు,తాగు నీరు అందించిందని, అటువంటి ప్రాజెక్ట్ ను రైతులు పార్టీలకు అతీతంగా కాపాడుకోవాలని కోరారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేనన్ని



ఇరిగేషన్ ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం చేపడుతోందని చేప్పారు. దశాబ్దాలనాటి కల వరికపూడిశెలను నిర్మించి తీరుతామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 130 గ్రామాలకు తాగునీరు అందించే మెగా వాటర్ గ్రీడ్ ను మన నియోజకవర్గంలో చేపడుతున్నామని వెల్లడించారు. దాదాపు రూ. 850 కోట్లతో నాగార్జునసాగర్ మేకలగొంది వద్ద హెవీ మోటర్స్ తో, స్టోరేజ్ వాటర్ ట్యాంకులతో భారీ నిర్మాణాలు చేపట్టి.., వాటి ద్వారా మరో రెండు నియోజకవర్గాలకు సైతం తాగునీటిని ఇక్కడి నుంచే అందించబోతున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ కు వచ్చే నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదిగా శంకుస్థాపన చేయనున్నారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రసాద్, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందాలి -ఎమ్మెల్యే నసీర్







**పెన్ పవర్, గుంటూరు, జూన్. 27.**

అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక పొత్తూరువారితోట 3వ లైన్ గవర్నమెంట్ ఉర్దూ అంగన్వాడీ స్కూల్ (బావుడి స్కూల్ )లో ఇండక్షన్ స్టవ్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అంగన్వాడీలను సీఎం చంద్రబాబు నాయుడు పటిష్టంగా మారుస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టిక ఆహారంతోపాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో అంగన్వాడీ కేంద్రాలలో మరికొన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వీటి ద్వారా ప్రజలకు మరింత సేవలందేలా చూస్తామని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల అవసరమని తెలిపారు. ఈ క్రమంలో తొమ్మిది సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందిస్తూ వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని క్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పరంగా సరుకులు సక్రమంగా అందుతున్నాయా ? లేదా ? అని అంగన్ వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై అంగన్వాడి కార్యకర్తలు అన్ని సౌకర్యాలు బాగున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, పోతురాజు సమత,మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జ్ కొనకల సత్యం, డివిజన్ అధ్యక్షులు కుద్దూస్, చిలకా వెంకట్, కోట పిచ్చిరెడ్డి, ఫారుక్, వంగర ఏడుకొండలు, పద్మావతి, విజయ్, భాషి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి.. ప్రధాన సమస్యలపై మంత్రి లోకేశ్‌తో చర్చించాను

**గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారిని కూటమి ప్రభుత్వం చట్టప్రకారం శిక్షిస్తుందని లోకేశ్ తెలిపారు : ప్రత్తిపాటి.**

**తల్లికి వందనం అమలుతో వైసీపీ చౌకబారు విమర్శలకు లోకేశ్ చెక్ పెట్టారు : ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 27:**

చిలకలూరిపేట: నియోజకవర్గ అభివృద్ధి... పలు ప్రధాన సమస్యలపై మంత్రి నారాలోకేశ్ తో చర్చించడం జరిగింది. శుక్రవారం ఉదయం లోకేశ్ ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి... గత ప్రభుత్వ దోపిడీ.. అనాలోచిత చర్యలతో నియోజకవర్గానికి జరిగిన నష్టంపై చర్చించాను. యువగళం సమయంలో పలు సమస్యల్ని లోకేశ్ కు తెలియచేశాను. నేడు మరోసారి వాటి పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే దృష్టిసారించేలా చొరవ తీసుకోవాలని ఆయన్ని అభ్యర్థించాను. కొండవీడుకోటను సందర్శించి, దాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై మీ ఆలోచనలు, కేంద్ర...రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి చారిత్రకపర్యాటక ప్రదేశానికి తగిన గుర్తింపు వచ్చేలా చూడాలని లోకేశ్ ను కోరాను. దానిపై ఆయన వెంటనే తన సమ్మతి తెలియచేశారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారు ఇప్పటికీ చట్టాన్ని ఖాతరు చేయకుండా వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ యథేచ్ఛగా కూటమిప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని. వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరాను. దానిపై ఆయన స్పందిస్తూ .. తప్పుచేసిన వారెవరూ న్యాయస్థానాల నుంచి తప్పించుకోలేరని, కాలాతీతమైనా కచ్చితంగా వైసీపీ కాలకేయులకు తగిన శిక్ష పడుతుందని స్పష్టంచేశారు. 'కార్యకర్తే అధినేత' నినాదం పార్టీ శ్రేణులకు తగిన గుర్తింపునిచ్చిందని, సూపర్-6 అమలైతే టీడీపీ.. కూటమిప్రభుత్వానికి ప్రజల్లో మంచి మైలేజ్ వస్తుందని లోకేశ్ కు తెలియచేశాను.

**తల్లికి వందనంతో వైసీపీ చౌకబారు విమర్శలకు లోకేశ్ చెక్ పెట్టారు..**

తల్లికి వందనం పథకం అమలుతో వైసీపీ చౌకబారు విమర్శలకు చెక్ పెట్టారని లోకేశ్ ను అభినందించడం జరిగింది. ఇటీవలే పథకం అమలుపై స్వయంగా మహిళల అభిప్రాయాలు తెలుసుకున్నానని.. వారు ప్రభుత్వంపై, ముఖ్యంగా తమ పనితీరుపై ఎంతో సంతోషంగా ఉన్నారని లోకేశ్ కు తెలియచేశాను. ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న నూతన సంస్కరణ లపై లోకేశ్ ను అడిగి తెలుసుకున్నాను. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి..సంక్షేమాన్ని లోకేశ్ కు తెలియచేశాను. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా త్వరలో నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనుల గురించి ఆయనతో చర్చించాను. అని ప్రత్తిపాటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

## ఎడిటర్ వ్యూ

# కమలం కన్ను పడిందా?

వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు.

**మోదీ మొదలు...**

ప్రధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.

**జగన్ పర్యటనల్లో...**

వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు.

**నివేదికలు అందాయా?**

జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

# చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- మొదటి పేజి తరువాయి

**చంద్రబాబు పనితీరు అద్భుతం**

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, “సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు” అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

**ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో ‘వెడ్డింగ్ క్రూయిజ్ బోట్’ తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా ‘డెస్టినేషన్ వెడ్డింగ్’ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది.

ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి.కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

- మొదటి పేజి తరువాయి

జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను... సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే... ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు... తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం... అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు. ఏఐ లేనప్పుడే కంట్రోల్ చేశాం... ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది... ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే... ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ధి పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ... ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ...

థింక్ గ్లోబల్లీ... యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది” అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- మొదటి పేజి తరువాయి

జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది.

కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఏపీఎన్‌ఆర్‌టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- మొదటి పేజి తరువాయి

మధ్య ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు వాళ్లు ఎక్కడున్నా నెంబర్ వన్ గా ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రవికుమార్ తెలిపారు. కేవలం ఉద్యోగులుగానే ఉన్న ప్రవాసులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళతామన్నారు. విదేశాల్లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శిక్షణా కార్యక్రమాలు చేపడతామని వివరించారు. వివిధ దేశాల్లోని ప్రభుత్వ కో-ఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

అమరావతిలో రూ.950 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎన్నారై ఐకానిక్ టవర్ నిర్మాణాన్ని రాబోయే రెండేళ్లలో పూర్తి చేస్తామని వేమూరు రవికుమార్ హామీ ఇచ్చారు. ప్రవాసాంధ్రులకు భరోసా కల్పించేందుకు ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలను అందుబాటులోకి తెస్తామని, దీనికి ఏపీఎన్‌ఆర్‌టీ ఒక వారధిగా పనిచేస్తుందని అన్నారు. విదేశాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించేందుకు శ్రీవారి కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నారైల పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీఎన్‌ఆర్‌టీ కీలక వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నారై వ్యవహారాలపై మంచి పట్టున్న రవికుమార్ నియామకం శుభపరిణామమని, ఆయనకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు ఆనందబాబు, ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చిరామ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, ఏపీఎస్ఎస్డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ గణేశ్ కుమార్, ఏపీఎన్ఆర్టీ సొసైటీ సీఈవో హేమలత రాణి, ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్లు శేషుబాబు కానూరి, శాంతి,

ఎన్నారై టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రాధాకృష్ణ రవి, ఎన్నారై టీడీపీ కువైట్ విభాగం అధ్యక్షుడు నాగేంద్ర బాబు అక్కిలి, ఎన్నారై మురలీ రాపాకతో పాటు పలువురు ఎన్నారైలు, నాయకులు పాల్గొన్నారు.

# ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

- మొదటి పేజి తరువాయి

దాడి జరిగిన ఘటనకు సంబంధించి కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన ముందుగా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, గుడివాడలోని కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సూచనల మేరకు, కొడాలి నాని ఈరోజు గుడివాడ కోర్టుకు హాజరై బెయిల్‌కు అవసరమైన పూచీకత్తు పత్రాలను సమర్పించారు. ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే ఆయన అనుచరులు 16 మందికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, పోలీసుల విచారణ సమయంలో కొందరు అనుచరులు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడికి పాల్పడినట్లు అంగీకరించారని సమాచారం.ఎన్నికల ఫలితాల తర్వాత దాదాపు ఏడాది పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొడాలి నాని, ఇప్పుడు కోర్టు వ్యవహారంలో గుడివాడకు రావడంతో స్థానిక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఆయన రాక గురించి తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు కోర్టు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో అక్కడ కొంత సందడి వాతావరణం నెలకొంది.

# ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో భాగంగా కమిషనర్ విజయరామరాజు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని శుక్రవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ నియామకాలు చేపట్టేందుకు వీలుగా తగిన మార్గదర్శకాలతో గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ, విద్యాశాఖ అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయలేదు. దీంతో సంబంధిత పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ వైఖరిని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించాయి.

విద్యాశాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదని, ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, విద్యాశాఖ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల అమలులో జాప్యానికి గల కారణాలను వివరించాలని కమిషనర్‌ను ఆదేశించింది.

ఈ నేపథ్యంలో, జులై 11వ తేదీన వ్యక్తిగతంగా కోర్టు విచారణకు హాజరు కావాలని కమిషనర్ విజయరామరాజుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**అసలేం జరిగింది?**

ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, ఇరాన్‌పై జరిపిన దాడుల గురించి ప్రస్తావించారు. అమెరికా నిఘా వర్గాలు అంచనా వేసినట్లుగా ఇరాన్ అణు కార్యక్రమం కేవలం కొన్ని నెలలు మాత్రమే వెనక్కి వెళ్లలేదని, దశాబ్దాల పాటు కోలుకోలేనంతగా దెబ్బతీశామని ఆయన వాదించారు. ఈ క్రమంలో, “ఆ దాడితో యుద్ధం ముగిసింది. నేను హిరోషిమా, నాగసాకి ఉదాహరణలు వాడాలనుకోవడం లేదు, కానీ ఇరాన్ పై దాడి కూడా దాదాపు అలాంటిదే” అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**భగ్గుమన్న జపాన్**

ట్రంప్ చేసిన ఈ పోలికపై జపాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రపంచంలో అణుదాడికి గురైన ఏకైక దేశంగా జపాన్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించింది. 1945 ఆగస్టులో జరిగిన ఈ దాడుల్లో సుమారు 1,40,000 మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది ఇప్పటికీ ఆనాటి గాయాల తాలూకు ఆరోగ్య సమస్యలతో జీవిస్తున్నారు.

ఈ వ్యాఖ్యలపై నాగసాకి నగర మేయర్ షిరో సుజుకి స్పందిస్తూ, “ట్రంప్ వ్యాఖ్యలు అణుబాంబు దాడిని సమర్థించేలా ఉన్నాయి. బాంబు దాడికి గురైన నగరం తరఫున ఇది మాకు చాలా విచారకరం” అని అన్నారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, అణుబాధితుల హక్కుల సంస్థ ‘నిహాన్ హిడాంక్యో’ సహ-అధ్యక్షుడు మిమాకి తోషియుకి కూడా ట్రంప్ మాటలను తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఇదే సంస్థకు చెందిన మరో బాధితురాలు టెరుకో యోకోయామా మాట్లాడుతూ, నాకు తీవ్రమైన ఆగ్రహం కలుగుతోంది అని వ్యాఖ్యానించారు.

**నిరసనలు, తీర్మానాలు**

ట్రంప్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు హిరోషిమాలో బాధితులు, పౌరులు నిరసన ప్రదర్శన చేపట్టారు. మరోవైపు, హిరోషిమా చట్టసభ సభ్యులు అణ్వాయుధాల వినియోగాన్ని సమర్థించే ఎలాంటి ప్రకటననైనా తిరస్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అన్ని సాయుధ ఘర్షణలను శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ఈ విషయంపై జపాన్ ప్రభుత్వం అధికారికంగా ఫిర్యాదు చేస్తుందా అని ప్రశ్నించగా, జపాన్ చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ హయాషి యోషిమాస స్పందిస్తూ.. “అణుబాంబుల విషయంలో మా వైఖరిని వాషింగ్టన్‌కు పదేపదే స్పష్టం చేశాం” అని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా-జపాన్ సంబంధాలలో ఉన్న సున్నితమైన చారిత్రక అంశాన్ని మరోసారి చర్చకు తీసుకువచ్చాయి.

# లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

లెబనాన్‌లోని పర్వత ప్రాంతాలలో ఉన్న హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా తమ వైమానిక దళం ఈ దాడులు జరిపిందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన కీలక ఆయుధాగారాలను ధ్వంసం చేశామని వారు వెల్లడించారు. గతేడాది నవంబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా దాడులు చేయడంతోనే ఈ ప్రతిదాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

**భారీ నష్టం.. శిథిలాల కింద ప్రజలు**

ఇజ్రాయెల్ ప్రయోగించిన బంకర్ బస్టర్ బాంబుల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయని, ఈ ఘటనలో పలువురు పాలస్తీనియన్లు గాయపడ్డారని లెబనాన్ వార్తా సంస్థలు నివేదించాయి. బాంబుల తీవ్రతకు కూలిన భవనాల శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారని, వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అక్కడి అధికారులు తెలిపారు.

## వెస్టిండీస్‌కు మూడు సార్లు అన్యాయం.. ఆస్ట్రేలియాకు అనుకూలంగా థర్డ్ అంపైర్ నిర్ణయాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య వెస్టిండీస్ గట్టి పోటీనిస్తుంది. పటిష్టమైన కంగారూల జట్టును ఓడించినంత పని చేస్తోంది. బ్యాటింగ్ లో విఫలమైనా.. బ్యాటర్లు అద్భుతంగా రాణించడంతో తొలి టెస్టులో ఆస్టేలియాను కంగారు పెడుతుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. క్రీజ్ లో వెబ్ స్టర్ (19), ట్రావిస్ హెడ్ (13) ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో 82 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో వెస్టిండీస్ కు థర్డ్ అంపైర్ ఇస్తున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.

**క్యారీ కింద పెట్టినా ఔట్:**

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో షాయ్ హోప్ ఔట్ ఆశ్చర్యకరంగా అనిపిస్తుంది. బ్యూ వెబ్‌స్టర్ వేసిన బంతిని ఆడే క్రమంలో హోప్ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్‌లో తగిలి బంతి వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ ఎడమ వైపుకు వెళ్లింది. కష్ట తరమైన ఈ క్యాచ్ ను ఆసీస్ వికెట్ కీపర్ డైవ్ చేసి ఒంటి చేత్తో అందుకున్నాడు. అయితే బంతి గ్లోవ్ లో పడకుండా అంతకంటే ముందు నేలను తాకినట్లు రీప్లేలో అనిపించింది. అయితే థర్డ్ అంపైర్ మాత్రం ఔటిచ్చాడు.

**అల్ట్రాఎడ్జ్ అయినా ఎల్బీడబ్ల్యూగా అవుట్:**


వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ చేజ్ తొలి ఇన్నింగ్స్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔట్ కావడం తీవ్ర విమర్శలకు గురి చేస్తుంది. ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ వేసిన 50వ ఓవర్లో చేజ్ బంతిని డిఫెన్స్ ఆడాడు. అయితే బంతి ప్యాడ్లను తాకడంతో ఆసీస్ ఆటగాళ్లు అప్పీల్ చేశారు. రీప్లేలో బాల్ బ్యాట్ కు తగిలినట్టు అల్ట్రాఎడ్జ్ లో చూపించింది. అయితే థర్డ్ అంపైర్ బ్యాట్, బంతి మధ్య గ్యాప్ ఉందని భావించి ఎల్బీడబ్ల్యూ అంటూ ఔటిచ్చాడు.

**హెడ్ క్యాచ్ వివాదాస్పదం:**

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తుండగా మరొక నిర్ణయం షాకింగ్ గా అనిపించింది. షమర్ జోసెఫ్ వేసిన బంతిని హెడ్ షాట్ ఆడదామని చూస్తే ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ హోప్ చేతుల్లోకి వెళ్ళింది. క్లీన్ క్యాచ్ అవునో కాదో అనే అనుమానంలో ఆన్ ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని థర్డ్ అంపైర్ కు వదిలేశాడు. థర్డ్ అంపైర్ బాల్ చేతుల్లో పడిందో లేదో అని ఖచ్చితంగా చెప్పలేకపోయాడు. ఖచ్చితమైన ఆధారాలు లేవని నాటౌట్ గా ప్రకటించాడు. ఈ మూడు నిర్ణయాలు వెస్టిండీస్ కు ప్రతికూలంగా మారాయి. ఒకవేళ వెస్టిండీస్ ఈ టెస్టులో ఓడిపోతే అంపైర్ నిర్ణయాలే అని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఈ మ్యాచ్ విష యానికి వస్తే 4 వికెట్ల నష్టానికి 57 పరుగులతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ 190 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 180 పరుగులకు ఆలౌట్ కావడంతో వెస్టిండీస్ కు తొలి ఇన్నింగ్స్ లో 10 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో రోజు హోప్ (48) రాణించగా కెప్టెన్ ఛేజ్ 44 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ మూడు వికెట్లుయి తీసుకున్నాడు. హేజల్ వుడ్, కమ్మిన్స్, వెబ్ స్టర్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. లియోన్ కు ఒక వికెట్ దక్కింది.

## ఇండియాలో కోహ్లీనే టాప్.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్క పోస్ట్‌తో రూ.12 కోట్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆటలోనే కాదు.. ఆర్జనలోనూ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దుమ్మురేపుతున్నాడు. ఫోర్బ్స్ రిచ్చెస్ట్ అథ్లెట్ల జాబితాలో చోటు సంపాదించిన విరాట్.. మరో ఘనతను కూడా సాధించాడు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భారీ మొత్తం సంపాదిస్తూ దూసుకెళ్తున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా 274 మిలియన్ల ఫాలోవర్స్ కలిగివున్న కోహ్లీ.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్కో పోస్టుకు రూ.12 కోట్లు ఆర్జిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఇన్‌స్టా సంపాదనలో విరాట్ కోహ్లీ 14 స్థానంలో ఉండగా.. ఇండియా తరపున అగ్రస్థానంలో ఉన్నాడు.

ఇన్‌స్టా సంపాదనలో ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో (658 మిలియన్), మెస్సి (505 మిలియన్) మాత్రమే కోహ్లీ కంటే ముందున్నారు. రొనాల్డో ఒక్కో పోస్టుకు రూ.27 కోట్లు వసూలు చేస్తుండగా.. మెస్సి రూ.22 కోట్లు వసూలు చేస్తున్నారు. కాగా, కోహ్లీ నికర విలువ రూ.1000 కోట్లకు పైనే ఉన్నట్టు సమాచారం. ఇంస్టాగ్రామ్ సంపాదనలో కోహ్లీ మాత్రమే ఇండియా నుంచి టాప్-20 లో ఉన్నాడు.

**రూ.80 కోట్ల విలువైన ఇల్లు**

కోహ్లీ ప్రాపర్టీస్ విలువు రూ.1050 కోట్లుగా ఉన్నట్టు సమాచారం. ముంబైలో రూ.34 కోట్లు విలువ చేసే ఇల్లు, గుర్గామ్‌లో రూ.80 కోట్ల విలువైన మరో ఇల్లు ఉన్నట్లు తెలిపింది. ఇక రన్ మెషిన్ వద్ద ఉన్న కార్ల విలువ రూ.30 కోట్ల పైమాటే. ఆడి, రేంజ్ రోవర్, ఫార్చ్యూనర్, బెంట్లీ వంటి లగ్జరీ కార్లున్నాయి.

**బీసీసీఐ నుంచి ఏడాదికి రూ.7 కోట్ల**

కోహ్లీకి క్రికెట్ పరంగా బీసీసీఐ నుంచి ఏడాదికి రూ.7 కోట్ల వార్షిక వేతనం అందుతోంది. దీనికి అదనంగా మ్యాచ్ ఫీజుల రూపంలో ఒక్కో టెస్ట్ మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20కి రూ.3 లక్షలు తీసుకున్నాడు. ప్రస్తుతం కోహ్లీ వన్డే క్రికెట్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఇవి కాకుండా ఐపీఎల్‌లో ఆర్సీబీ తరుపున ఆడుతున్నందకు రూ.21 కోట్ల వేతనం తీసుకుంటున్నాడు.

**వ్యాపార ప్రకటనల ద్వారా రోజు రూ.7 నుంచి 10 కోట్లు**

కోహ్లీ వ్యాపార ప్రకటనల ద్వారాఎక్కువ మొత్తం ఆర్జిస్తున్నాడు. రోజుకు రూ.7 నుంచి 10 కోట్లు వసూలు చేస్తున్నాడు. వివో, మింత్రా, గ్రేట్ లర్నింగ్, నాయిస్, వ్రాగన్, బ్లూస్టార్, టూయమ్మీ, ఓలిని, లక్సర్, హెచ్‌ఎస్‌బీసీ, ఊబర్, టూత్సీ, స్టార్ స్పోర్ట్స్, అమెరికన్ టూరిస్టర్, ఎమ్ఆర్ఎఫ్, సింథాల్ సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు.

**పెట్టుబడులు..**

కోహ్లీకి సొంతంగా రెండు రెస్టారెంట్స్ ఉన్నాయి. ఇవి కాకుండా ఫుట్‌బాల్ క్లబ్, టెన్నిస్ టీమ్, ప్రో రెజ్లింగ్ లీగ్‌ల్లో కూడా భాగస్వామిగా ఉన్నాడు. ఎమ్‌పీఎల్, డిజిట్, కాన్వో, యూనివర్సల్ స్పోర్ట్స్‌బిజ్, బ్లూట్రైబ్ వంటి కంపెనీల్లో కోహ్లీ పెట్టుబడులు పెట్టాడు. కోహ్లీ తన సతీమణి అనుష్క శర్మతో కలిసి SeVVA'అనే ఎన్‌జీవోను కూడా నడిపిస్తున్నాడు. విరాట్ కోహ్లీ ఫౌండేషన్ పేరిట పేద విద్యార్థులు, క్రికెటర్లకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నాడు.

## టీమిండియాలో నో ఛాన్స్.. రిటైర్మెంట్‌పై స్పందించిన పుజారా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న ప్రతిష్టాత్మక టెస్ట్ సిరీస్ కు భారత క్రికెట్ జట్టులో టీమిండియా వెటరన్ బ్యాటర్ చటేశ్వర్ పుజారాకు స్థానం దక్కించుకోలేకపోయాడు. 2023 దక్షిణాఫ్రికా టూర్ లో భాగంగా ఈ సీనియర్ ప్లేయర్ ను సెలక్టర్లు తప్పించిన సంగతి తెలిసిందే. 2020 నుండి పుజారా ఫామ్ దిగజారుతూ వస్తుంది. గత నాలుగేళ్లలో పుజారా భారత్ తరపున 28 టెస్టు మ్యాచ్ లాడితే యావరేజ్ 30 కంటే తక్కువగానే ఉంది. కేవలం ఒకసారి మాత్రమే మూడంకెల స్కోర్ ను చేరుకోగలిగాడు. నిలకడగా రాణించలేకపోవడం పుజారాకు మైనస్ గా మారింది.దేశవాళీ క్రికెట్ లో బాగా రాణిస్తూ తనను తాను నిరూపించుకున్న పుజారా.. ఇంగ్లాండ్ సిరీస్ లో అవకాశం వస్తుందని భావించినా అది జరగలేదు. 100 టెస్టులు ఆడినా పుజారా అనుభవాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇకపై టీమిండియాలో పుజారా చోటు దక్కించుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో పుజారా తన రిటైర్మెంట్ పై స్పందించాడు. " క్రికెట్ కు నేను రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో లేను. నేను ఇంకా పూర్తి చేయాల్సిన పని ఉందని అనుకుంటున్నాను. నేను నా క్రికెట్‌ను ఆస్వాదిస్తున్నాను. నేను నా ఆటను కొనసాగిస్తాను. రిటైర్మెంట్ గురించి తరువాత ఆలోచిస్తాను. నాకు వర్తమానంలో జీవించడం ఇష్టం". అని పుజారా అన్నాడు.పుజారాకు ఇకపై టీమిండియాలో కనిపించడం దాదాపు అసాధ్యంగానే కనిపిస్తుంది. దశాబ్దకాలంగా భారత టెస్ట్ జట్టులో కీలక పాత్ర పోషించిన అతను ద్రవిడ్ వారసుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాలలో భారత్ సాధించిన విజయాల్లో పుజారా కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మూడో స్థానంలో పుజారా అడ్డుగోడలా నిలబడుతూ నిలకడగా రాణించాడు. బాగా ఆడుతూ టెస్టుల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఇప్పటివరకు టీమిండియా తరపున 103 టెస్ట్‌ల్లో 43.60 సగటుతో 7195 పరుగులు చేశాడు. వీటిలో 19 సెంచరీలు.. 35 అర్ధ సెంచరీలు ఉన్నాయి. సౌరాష్ట్ర తరపున ఆడిన తర్వాత దేశీయ క్రికెట్‌లో ఆడుతున్నాడు .

## 'బలగం' బ్లాక్ బస్టర్ కానీ.. తనకేమైంది?

టాలీవుడ్‌లో ఎప్పటికప్పుడు సమీకరణాలు మారిపోతున్నాయి. ప్రేక్షకులు ఓటీటీల ప్రభావంతో థియేటర్లకు రావడానికి పెద్దగా ఆసక్తిని చూపించడం లేదు. దీంతో స్టార్‌లని పక్కన పెడితే మిగతా ఆర్టిస్ట్‌లు, హీరోయిన్‌ల పరిస్థితి కొంత గందరగోళంగా తయారయింది. ఎవరు ఎప్పుడు ఏ సినిమాతో, ఏ సిరీస్‌లో ప్రేక్షకుల ముందుకొస్తారో.. అవకాశాలు లేక ఎప్పుడు కనుమరుగువుతారో తెలియడం లేదు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది కావ్య కల్యాణ్ రామ్.

### చంద్రిక రవి గ్లామ్ తెరవెనుక క్షణం



చైల్డ్ ఆర్టిస్ట్‌గా పదకొండు సినిమాల్లో నటించిన ట్రాక్ రికార్డ్ తన సొంతం. - గంగోత్రి - లో వల్లంకి పిట్ట పాటతో అందరినీ ఆకట్టుకుని పాపులర్ అయిన కావ్య కల్యాణ్ రామ్ హారర్ థ్రిల్లర్ మూవీ %-% మసూద%-%తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తిరువీర్, సంగీత, బాంధవీ శ్రీధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించిన హీరోయిన్‌గా తొలి ప్రయత్నంలోనే సక్సెస్‌ని అందించింది. దీని తరువాత కమెడియన్ వేణు దర్శకత్వంలో దిల్ రాజు ఫ్యామిలీ వారసులు హర్షిత్‌రెడ్డి, హర్షితా రెడ్డి నిర్మించిన %-%బలగం%-%లో నటించింది. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ఏ స్థాయిలో సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మళ్లీ పల్లెల్లోని జనం భారీ సంఖ్యలో థియేటర్లకు పరుగులు తీసేలా చేసి అలనాటి రోజుల్ని గుర్తు చేసింది. పల్లె పల్లెన, సిటీల్లోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారి దర్శకుడు వేణు, చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురిపించింది. చిన్న బడ్జెట్‌తో మనసుకు హత్తుకునే భావోద్వేగాల సమాహారంగా తెరకెక్కిన ఈ సినిమా నటుడిగా ప్రియదర్శికి, హీరోయిన్‌గా కావ్య కళ్యాణ్‌రామ్‌కు మంచి పేరు తెచ్చి పెట్టింది.ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ తరువాత ప్రియదర్శి హీరోగా బిజీ అయిపోయాడు. వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తనని దృష్టిలో పెట్టుకుని దర్శకులు కథలు రాస్తూ సరికొత్త కథలని తెరపైకి తీసుకొస్తున్నారు. అయితే 'బలగం'లో హీరోయిన్‌గా నటించిన కావ్య కల్యాణ్ రామ్ కెరీర్ మాత్రం ఇందుకు భిన్నంగా సాగుతోంది. ఈ మూవీ తరువాత కావ్య 'ఉస్తాద్%-%తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. 2023లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ అనిపించుకుంది. అక్కడి నుంచి ఇంత వరకు కావ్య కల్యాణ్‌రామ్ నుంచి మరో సినిమా రాలేదు. ఆమె సినిమా చేసి దాదాపు రెండేళ్లవుతోంది. తను కావాలనే గ్యాప్ తీసుకుందా? లేక ప్రస్తుత పరిస్థితుల కారణంగా తనకు అవకాశాలు రావడం లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



### బ్లూ డ్రెస్‌లో దిశా పటానీ డ్రీమీ లుక్ హృదయాలను గెలుచుకుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com